
TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.



ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 2 సంచిక 45 ప్రింటర్ : గుండూర్ శ్యామ్ . గురువారం 01 జనవరి 2026 వెల 4:00

## గొల్లపల్లి స్టేజిలో రైతుల నిరసన

- కెనాల్ ద్వారా 100 ఎకరాల భూములే నష్టం
- రిజర్వాయర్ తో 1200 ఎకరాల భూములు కోల్పోతున్న రైతుల
- ముంపునకు గురవుతున్న మూడు గ్రామాలు



**గోపాల్‌పేట, డిసెంబర్ 31 (నిజాయితీ) :** పాలమూరు రంగారెడ్డి రిజర్వాయర్ ప్రాజెక్టు బండపై గొల్లపల్లి చీర్కపల్లి గ్రామాల రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులుగా గొల్లపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టొద్దని మూడు గ్రామాల రైతులు నిరసనలు చేపడుతున్న సంఘటన వనపర్తి జిల్లా ఏదుల మండలం లోని పాలమూరు రంగారెడ్డి రిజర్వాయర్ ప్రాజెక్టు వద్ద నిరసన సెగలు రేగెత్తుతున్నాయి. గత ప్రభుత్వ హాయంలోనే పాలమూరు రంగారెడ్డి రిజర్వాయర్ ప్రాజెక్టు పనులను పూర్తి చేసి 75 వేల ఎకరాలకు సాగునీరు అందించింది. కొల్లాపూర్ నియోజకవర్గానికి సాగునీరు అందించాలన్న సంకల్పంతో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి అసెంబ్లీలో గొల్లపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు పూర్తి చేస్తే కొల్లాపూర్ నియోజక వర్గానికి సాగునీరు అందించవచ్చని వాటికోసం నిధులు మంజూరు చేయాలని అసెంబ్లీలో పెట్టారు. కానీ ఈ నిధులన్నీ ఎవరి స్వార్థం కోసం గొల్లపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు పనులు చేపడుతున్నారని గొల్లపల్లి చీరుకపల్లి, కేశంపేట తండాలో, గొల్లపల్లి శివారులో ఉన్న తండాలు రైతులు ఆరోపిస్తున్నారు. 100% పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు పూర్తి అయ్యాయని అయ్యాయని ఆ రైతులు తెలిపారు. గొల్లపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు ద్వారా ఈ మూడు గ్రామాల్లో ఉన్న భూములు సుమారుగా 1200 ఎకరాలు భూములు రైతులు నష్టపోతారని అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గానికి వనపర్తి నియోజకవర్గానికి సాగునీరు అందించేందుకు ప్రభుత్వం మరో దృష్టి పెడితే రైతులు నష్టపోకుండా ఉంటారని వారన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు గొల్లపల్లి కి కూత వేటు దూరంలోనే ఉంది. కాబట్టి 100% పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయిందని 10% పనులతో గొల్లపల్లి,

చీరకపల్లి శివారు నుంచి తూము ద్వారా. ఐదు కిలోమీటర్లు కెనాల్ లక్ష్మీదేవి పల్లి వరకు పనులు చేపడితే కె ఎల్ ఐ డి8 కాలువ కె ఎల్ ఐ మేజర్ కాల్వ కూడా కలుస్తుంది దీనిద్వారా కొల్లాపూర్ నియోజక వర్గంలోని కోడేరు మండలాలు పానగల్ మండలాలు వీపనగండ్ల మండలాల్లోని గ్రామాల కు సాగునీరు అందించవచ్చని ఆ రైతులు వాపోతున్నారు. ఈ కెనాల్ ఐదు కిలోమీటర్లు తొవ్వడం పట్ల రైతుల భూములు 100 ఎకరాల్లో మాత్రమే నష్టపోతారని గొల్లపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణం చేపడితే మూడు గ్రామాల రైతులను ముంచడమే కాకుండా 1200 ఎకరాల భూములు నష్టపోతారని ఆవేదన చెందారు. గొల్లపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడంతో కాంట్రాక్టర్లు లబ్ది పొందడం కోసం ఈ ప్రాజెక్టు ముందుకు వేసుకున్నారని ఎద్దేవా చేశారు వెంటనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టి ఈ గొల్లపల్లి ప్రాజెక్టు నిర్మాణం వెంటనే విరమించుకోని. తూము నుండి కెనాల్ పనులు ప్రారంభించి కోడేరు పానగల్ వీపనగండ్ల మండలాల గ్రామాలకు సులభంగా సాగునీరు తీసుకెళ్లవచ్చని అన్నారు. గొల్లపల్లి ప్రాజెక్టు నిర్మాణం పనులు చేపడుతామంటే ఊరుకునేది లేదని రైతులంతా పాలమూరు ప్రాజెక్టు బండపై పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి చీరకపల్లి కేశంపేట తండా చెన్నారం శివారులోని తండా రైతులు పాల్గొన్నారు.

## రెండు పార్టీలు ఒక్కటై మనపై కత్తులు దూస్తున్నాయి:



**హైదరాబాద్, డిసెంబర్ 31 (నిజాయితీ) :** గెలుపోటములు తాత్కాలికం.. ప్రజల గుండెల్లో మాజీ సిఎం కెసిఆర్ శాశ్వతం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. కాంగ్రెస్ పాలనలో మళ్లీ తిరోగమనం ప్రారంభమైందని అన్నారు. తెలంగాణ భవన్ లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. బిఆర్ఎస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కెటిఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. యూరియా కోసం రైతులు చలికి వణుకుతూ క్యూలైన్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పానలో మార్పు లేదని.. తిరోగమనమేనని, క్యాలెండర్లు మారుతున్నాయి కానీ, జీవితాల్లో మార్పులేదని ఎద్దేవా చేశారు. రెండేళ్లుగా రాష్ట్రం అభివృద్ధిలో వెనక్కి వెళ్లుతోందని, పండగ రోజు కూడా రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదని అన్నారు. చలిలో గంటల తరబడి లైన్లు కనిపిస్తున్నాయని, తెలంగాణ ఏర్పాటుకు ముందు పరిస్థితులు వస్తున్నాయని అన్నారు. కెసిఆర్ పాలనలో అభివృద్ధి చరిత్రలో నిలిచిందని, దుష్పరిపాలనపై బిఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని అన్నారు. రెండు పార్టీలు ఒక్కటై మనపై కత్తులు దూస్తున్నాయని, మనల్నితుదముట్టించేందుకు రెండు పార్టీలు యత్నిస్తున్నాయని విమర్శించారు. ప్రజల ఆశీర్వాదం ఉన్నంతవరకు మనల్ని ఎవరూ ఏం చేయలేరని తెలియజేశారు. మనం విజయం సాధిస్తామని.. ధర్మం మన వైపు ఉందని, 2028లో కెసిఆర్ మళ్లీ సిఎం అవుతారని పేర్కొన్నారు.


## రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు రేవంత్




**హైదరాబాద్, డిసెంబం 31 (నిజాయితీ) :** హైదరాబాద్: రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం అందరి జీవితాల్లో కొత్త ఆశలు, విజయాలు, సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. 2026 సంవత్సరం తెలంగాణ పురోగతిలో అదుతేమైన మైలురాళ్లను అధిగమిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులు, యువత, మహిళలు, కార్మికుల సంక్షేమంతో పాటు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి సంకల్పించిన విజన్-2047 లక్ష్యాలను సాధించడంలో మరింత వేగవంతమైన ప్రణాళికలతో ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల మద్దతు, సహకారంతో వేగవంతమైన అభివృద్ధి దిశగా

## నంద్యాలలో ముగ్గురు పిల్లలను చంపి... తండ్రి ఆత్మహత్య

### గతంలోనే భార్య ఆత్మహత్య



**హైదరాబాద్, డిసెంబం 31 (నిజాయితీ) :** నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ మండలం తుడుముల గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. మద్యం మత్తులో ముగ్గురు పిల్లలకు విషయం కలిపిన పాలు తాగించి చంపాడు. అనంతరం తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు. సురేంద్ర భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అనారోగ్యంతో గతేడాది ఆగస్టు 16న సురేంద్ర భార్య మహేశ్వరి (32) ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతులు వేములపాటి సురేంద్ర(35), కావ్యశ్రీ(7), ధ్యానేశ్వరి(4), సూర్య గగన్(2)గా పోలీసులు గుర్తించారు. పిల్లలను పెంచలేక దారుణానికి పాల్పడినట్లు స్థానికులు భావిస్తున్నారని పోలీసులు తెలిపారు.

## జగద్గిరిగుట్టలో బిర్యాని తిని ఒకరు మృతి.... 16 మందికి అస్వస్థత



**హైదరాబాద్, డిసెంబం 31 (నిజాయితీ) :** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కుత్బుల్లాపూర్ లో నూతన సంవత్సర వేడుకల్లో అపశృతి చోటుచేసుకుంది. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానినగర్ లో రాత్రి 17 మంది కలిసి కొత్త సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. మద్యం తాగి అనంతరం బిర్యాని తినిన 17 మంది అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారిని నారాయణ మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించారు. వీరిలో పాండు (53) అనే వ్యక్తి మృతి చెందాడు. అపస్మారక స్థితిలో ఉన్న 15 మందిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు

# డిండి ఎత్తిపోతల పథకం భూసేకరణ, పునరావాస పనులను వేగవంతం చేయాలి

**నాగర్‌కర్నూల్, డిసెంబం 31 (నిజాయితీ) :** డిండి ఎత్తిపోతల పథకం కింద చేపట్టిన ప్యాకేజీ-1, ప్యాకేజీ-2 రిజర్వాయర్లకు సంబంధించిన భూసేకరణతో పాటు పునరావాస కేంద్రాల ఏర్పాటుకు సంబంధించిన పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ, భూసేకరణ, ఇరిగేషన్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిండి ఎత్తిపోతల పథకం పరిధిలో ప్యాకేజీ%--%1, ప్యాకేజీ%--%2 లకు చెందిన వెల్దండ, చారకొండ మండలాల పరిధిలో ఉన్న గ్రామాల్లో రిజర్వాయర్ల భూసేకరణ, పరిహారం చెల్లింపు, అవార్డు ప్రక్రియలు, అలాగే పునరావాస కేంద్రాల ఏర్పాటు పనుల ప్రగతిని సమీక్షించారు.

ప్యాకేజీ 1 లో వంగూరు మండల పరిధిలో ఉన్న సర్వారెడ్డిపల్లి, గాజర, ఉప్పల్ పహాడ్ దిండి చింతలపల్లి, ఉల్పర మిట్టే సద్దగుడు, ఉమ్మాపూర్ గ్రామాల్లో భూ సేకరణకు సంబంధించి 995.39 ఎకరాల భూ సేకరణ పూర్తి చేయడం జరిగిందని, నీటిపారుదల శాఖ అధికారులు ప్రాజెక్టు పనుల నిర్వహణకు ఏలాంటి అడ్డంకులు లేకుండా వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ప్యాకేజీ 2 లో చారకొండ

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



వెల్దండ మండలాల పరిధిలో ఉన్న సేరియాప్పరెడ్డిపల్లి, కమలర్ పూర్,గోకారం, ఎర్రవల్లి గ్రామాల్లో 2144.16 భూ సేకరణ పనులను ఇదివరకే పూర్తి చేయడం జరిగిందని, బ్యాలెన్సా మిగిలి ఉన్న 51 ఎకరాల భూమిని వెంటనే పూర్తి చేయాలని ఆర్డీవోను ఆదేశించారు. ప్యాకేజీ 2 లో చారకొండ వెల్దండ మండలాల పరిధిలో ఉన్న సేరియాప్పరెడ్డిపల్లి, కమలర్ పూర్,గోకారం, ఎర్రవల్లి గ్రామాల్లో 2144.16 భూ సేకరణ పనులను ఇదివరకే పూర్తి చేయడం జరిగిందని, బ్యాలెన్సా మిగిలి ఉన్న 51 ఎకరాల భూమిని వెంటనే పూర్తి చేయాలని ఆర్డీవోను ఆదేశించారు. పూర్తి చేసిన భూ సేకరణలో నీటిపారుదల అధికారులు పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ముంపుకు గురవుతున్న గ్రామాల పునరావాస చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

డిండి ఎత్తిపోతల పథకం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సాగునీటి ప్రాజెక్ట్ అని, భూసేకరణ లేదా పునరావాస పనుల్లో జాప్యం వల్ల ప్రాజెక్ట్ పనులు ఆలస్యమయ్యే అవకాశముందని తెలిపారు. భూసేకరణకు సంబంధించి మిగిలి ఉన్న పరిహార చెల్లింపులు, సమ్మతి అవార్డులు, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ మరియు భూసేకరణ అధికారులకు సూచించారు. ఈ ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పునరావాస కేంద్రాల విషయంలో నిర్వాసిత కుటుంబాలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రహదారులు, త్రాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థ, కమ్యూనిటీ హాల్స్ వంటి మౌలిక వసతులు పూర్తి చేసిన తర్వాతే నిర్వాసితులను అక్కడికి తరలించాలని అధికారులను ఆదేశించారు.

పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, కాలానుగుణ నివేదికలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. నిర్లక్ష్యం లేదా అనవసర జాప్యం జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిండి ఎత్తిపోతల పథకం కింద ప్రభావితమైన ప్రతి కుటుంబానికి న్యాయమైన పరిహారం, సముచిత పునరావాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

అనంతరం ముంపుకు గురవుతున్న ఎర్రవల్లి గ్రామ పునరావాసానికి కల్వకుర్తి మండల పరిధిలోని పంజుగుల గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

ఈ సమీక్ష సమావేశంలో కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణ రెడ్డి,వెల్దండ తాహసిల్దార్ కార్తీక్ కుమార్, చారకొండ తాహసిల్దార్, ఉమా, నీటిపారుదల శాఖ అధికారులు రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు సమావేశంలో రెవెన్యూ, ఇరిగేషన్, భూసేకరణ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# శాంతి భద్రతల పరిరక్షణలో కాందనూల్ ముందంజ

## - 2025లో నేర నియంత్రణ - ప్రజాసేవలో విశేష ఫలితాలు

నాగర్‌కర్నూల్, జనవరి 31 (నిజాయితీ) :
2025 సంవత్సరంలో నాగర్‌కర్నూల్ జిల్లా పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజాసేవలో అదుతేమైన పనితీరును కనబరిచినట్లు జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వార్షిక నేర నివేదికను వివరించారు.ప్రకృతి వైపరీత్యాలు, ఎన్నికల నిర్వహణ, అత్యవసర సహాయక చర్యలతో పాటు రోజువారీ ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసులు కీలక పాత్ర పోషించారని తెలిపారు.
ఎస్‌ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం 2025 ఫిబ్రవరి 22న ఎనిమిది మంది కార్మికులు సొరంగంలో చిక్కుకున్న ఘటనలో జిల్లా పోలీసులు ఎన్డిఆర్‌ఎఫ్, ఎస్డిఆర్‌ఎఫ్, హైడ్రా, సింగరేణి బృందాలు, కేంద్ర దళాలతో కలిసి భారీ స్థాయిలో సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారులు దాదాపు 50 రోజుల పాటు అక్కడే ఉండి జిల్లా పోలీసులు రక్షణ చర్యలను పర్యవేక్షించినట్లు పేర్కొన్నారు.
గ్రామ పంచాయతీ ఎన్నికలు%--%2025 సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించారు. అంతర్ జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి మద్యం, గంజాయి, నగదు, ఉచిత వస్తువుల అక్రమ తరలింపును అడ్డుకున్నట్లు తెలిపారు. నేరాలపై సమర్థ నియంత్రణ 2024తో పోలిస్తే 2025లో పలు కీలక నేరాల్లో గణనీయమైన తగ్గుదల నమోదైంది. హత్యలు 18 శాతం తగ్గాయని అత్యాచార నేరాలు 50 శాతం. మహిళలపై నేరాలు 20 శాతం తగ్గాయన్నారు.
ఎస్సి ఎస్టీ కేసులు 36 శాతం తగ్గాయని రాత్రి హౌస్ బ్రేకింగ్ నేరాలు 26 శాతం తగ్గినట్లు తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై 126 కేసులు నమోదు చేసి 240 మందిని అరెస్టు చేయగా, 148 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఎన్డీపిఎస్ చట్టం కింద 9 కేసులు నమోదు చేసి 32 మందిని అరెస్టు చేశారు. ప్రజాసేవ, బాధితుల సహాయం ఆపరేషన్ ముస్కాన్, స్మైల్ కింద 63 మంది పిల్లలను రక్షించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. సెయిర్ ద్వారా 796 పోయిన మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అందజేసినట్లు తెలిపారు.
భరోసా కార్యక్రమం ద్వారా 96 కేసులు పరిష్కరించగా, బాధితులకు రూ.15.85 లక్షల పరిహారం అందించామన్నారు.



ట్రాఫిక్, సంక్షేమ కార్యక్రమాలు
ఈ ఏడాది 97,650 ఈ-చలాన్లు విధించి రూ.3.55 కోట్ల జరిమానా వసూలు చేశామన్నారు. మద్యం సేవించి వాహనం నడిపిన కేసుల్లో 267 మందిని జైలుకు పంపినట్లు తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణార్థం రక్తదాన శిబిరం నిర్వహించి 100 యూనిట్ల రక్తదానం చేశామన్నారు. మొత్తంగా 2025లో నాగర్‌కర్నూల్ జిల్లా పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల విశ్వాసాన్ని పెంపొందిస్తూ ఆదర్శవంతమైన సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు డిఎస్పీలు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాసులు, సిఐలు అశోక్ రెడ్డి, మహేష్, నాగార్జున, కనకయ్య, ఉపేందర్ రావ్, ఆర్‌ఐలు జగన్, రాఘవరావు. జిల్లాలో ఉన్న అందరూ ఎస్‌ఐలు మరియు అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# పురపాలికల ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్



గద్వాల, డిసెంబర్ 31
పురపాలికల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోగానే సంబంధిత అధికారులు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కానారేన్స్ హాల్లో మున్సిపల్ ఎన్నికలు, పురపాలికల్లో అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా పురపాలికల్లో ఉన్న వార్డుల వారీగా ఓటర్ల ఫైనల్ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ పబ్లిష్ చేసేందుకు అవసరమైన ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఓటర్ల సంఖ్య ఆధారంగా రెండు, మూడు వార్డులకు కలిపి ఒక రిటర్నింగ్ అధికారిని నియమించాలన్నారు. ఒక్కో వార్డులో 850కు పైగా ఓటర్లు ఉంటే రెండు పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా పురపాలికల్లో ఎన్నికల అధికారులు, ఇతర సిబ్బంది స్థానికులు కాకుండా ఇతర మండలాల వారిని నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. గద్వాల, ఐజ, వడ్డేపల్లి, అలంపూర్ పురపాలికల్లో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కావడంతో ఎన్నికల కోడ్ వచ్చేలోగానే టెండర్ పూర్తయి పనులు ప్రారంభించేలా మొత్తం ప్రక్రియను సంబంధిత ఇంజనీర్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సీసీ రహదారులు, మురుగు కాలువలు, పార్కులు, జంక్షన్ల అభివృద్ధి, తదితర పనులు చేస్తుండడంతో ఆయా ప్రాంతాల్లో స్థలం సమస్య లేకుండా సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. ఆయా అభివృద్ధి పనులకు టెక్నికల్ శాంక్షన్ పూర్తి చేసుకుంటే మిగిలిన ప్రక్రియ వేగవంతం అవుతుందన్నారు. అన్ని పురపాలికల్లో జనవరి 20వ తేదీలోగా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభం కావాలని, అలసత్వం వహించే ఇంజనీర్లపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం, మున్సిపల్ కమిషనర్లు జానకి రామ్ సాగర్, శంకర్ నాయక్, సైదులు, రాజయ్య, డిఈ క్రాంతి, ఏఈలు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామ్ లాల్ మాట్లాడుతూ తాను ఉపాధ్యాయుడి నుండి ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ స్థాయి వరకు వివిధ ప్రాంతాల్లో పనిచేశానని, సుదీర్ఘంగా ప్రభుత్వ సర్వీసులో పనిచేసి ప్రతి ఒక్కరూ మనలను పొందాలని నాకు సహకరించిన జిల్లా వివిధ సంఘాల నాయకులకు, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.పదవీ విరమణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్, సంగారెడ్డి జిల్లా షెడ్యూల్డ్ కులాల డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి లతో పాటు వివిధ శాఖల అధికారులు, దళిత సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొని వారిని శాలువా మెమెంటోలతో ఘనంగా సత్కరించారు.

# నిమ్స్‌లోని గ్రామస్తులను పరామర్శించిన వార్డు సభ్యులు



తెల్కపల్లి, డిసెంబర్ 31 (నిజాయితీ) :
తెలకపల్లికి చెందిన వెల్జాల పర్వతాలు బిజెపి పార్టీ మండల మాజీ అధ్యక్షుడు నరేందర్ చారి అత్తమ్మ మరియు కొమ్ము దేవదానము రెడ్డపాకుల పెద్ద లక్ష్మయ్య లు హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్లో అనారోగ్యంతో చేరడం జరిగింది. అందుకుగాను తెలకపల్లి తొమ్మిదో వార్డ్ సభ్యులు కొమ్ము ఎల్లస్వామి నిమ్స్ హాస్పటల్లో ఉన్న వాళ్ళని పరామర్శించారు. ఫోన్‌లైన్లోకి వచ్చిన ఎమ్మెల్యే డా॥ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అక్కడున్న డాక్టర్లకు మెరుగైన వైద్యం అందించాలని చెప్పారు.

# దివ్యాంగుల వివాహాలకు ప్రభుత్వం రూ. లక్ష ప్రోత్సాహక బహుమతి

గద్వాల, డిసెంబం 31 (నిజాయితీ) :

**దివ్యాంగుల వివాహాలకు ప్రభుత్వం రూ.1 లక్ష ప్రోత్సాహక బహుమతిని అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కీలక నిర?యం తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు దివ్యాంగులు-సకలాంగుల వివాహాల సందర్భేలో మాత్రమే అందించబడుతున్న రూ.1,00,000/- వివాహ ప్రోత్సాహక బహుమతిని,ఇకపై దివ్యాంగులు-దివ్యాంగుల వివాహాలకు కూడా మంజూరు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, దివ్యాంగులు - సకలాంగుల వివాహం చేసుకున్న దంపతులు,అలాగే 19-05-2025 తర్వాత దివ్యాంగులు-దివ్యాంగులను వివాహం చేసుకున్న దంపతులు ఈ వివాహ ప్రోత్సాహక బహుమతికి అర్హులవుతారని తెలిపారు. అర్హులైన దంపతులు వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్లైన్ దరఖాస్తు పూర్తి అయిన తర్వాత, సంబంధిత సమగ్ర శిశు అభివృద్ధి అధికారి కార్యాలయంలో అవసరమైన ధృవపత్రాలతో దరఖాస్తు సమర్పించవలసిందిగా సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలోని అర్హులైన దివ్యాంగ దంపతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.**

# వంద శాతం సబ్సిడీతో ఆర్థిక పునరావాస పథకం..

గద్వాల, డిసెంబర్ 31 (నిజాయితీ) :
ట్రాన్స్‌జెండర్ల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం 100% సబ్సిడీతో ఆర్థిక పునరావాస పథకం కింద దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్ల ఆర్థిక అభివృద్ధి, స్వావలంబన లక్ష్యంగా మరో కీలక నిర?యం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలోని అర్హులైన ట్రాన్స్‌జెండర్లకు వంద శాతం సబ్సిడీతో స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకం కింద జిల్లాలోని అర్హులైన ట్రాన్స్‌జెండర్లకు ఒక్కో యూనిట్‌కు రూ.75,000/- చొప్పున 100 % పూర్తిస్థాయి సబ్సిడీతో ఆర్థిక సహాయం అందించనున్నట్లు చెప్పారు.ఈ మేరకు జిల్లాలోని అర్హులైన ట్రాన్స్‌జెండర్ల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.
దరఖాస్తు ఫారాన్ని సంబంధిత వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని,అర్హులైన అభ్యర్థులు ట్రాన్స్‌జెండర్ గుర్తింపు పత్రం, విద్యార్హత, ఆదాయ, ఆధార్ ధృవపత్రాల ప్రతులు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో పాటు తేదీ: 08-01-2026 లోపు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం,మహిళా,శిశు,దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, కలెక్టరేట్ కాంప్లెక్స్, రూమ్ నెం. %+%-33,జోగులాంబ గద్వాల్ జిల్లా నందు దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన ట్రాన్స్‌జెండర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారుఅధికారులు, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో చేరిన తాటిపాముల సర్పంచ్, వార్డు సభ్యులు



నాగర్‌కర్నూల్ డిసెంబర్ 31 (నిజాయితీ) :
శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామ సర్పంచ్ శిరీష మద్దిలేటి , వార్డు సభ్యులు రేణుక సురేష్, ఆంజనేయులు, అలివేలమ్మ లతో 80 మంది బి ఆర్ ఎస్ నాయకులు , మండలాధ్యక్షులు రాములు యాదవ్ ఆధ్వర్యంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు కాంగ్రెస్ పార్టీలో స్థానం ఉంటుందని స్వేచ్ఛగా ఉండవచ్చునని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన తను సర్పంచ్ గా గెలుపొందానని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై, గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, నేడు పలువురు వార్డు సభ్యులతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు శిరీష మదిలేటి పేర్కొన్నారు. గడిచిన 10 సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో గ్రామాలు పూర్తిగా నిర్వీర్యమైపోయాయని , నేడు ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దిలేటి, ఎన్ ఎస్ యు ఐ బాలరాజు, ఎల్ల స్వామి, కాంగ్రెస్ పార్టీ పాల్గొన్నారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్



నాగర్‌కర్నూల్, డిసెంబర్ 31 (నిజాయితీ) :
అధునాతన సౌకర్యాలతో, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా నిర్మిస్తున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ అభివృద్ధికి పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి దేశంలోనే మన జిల్లా ఒక మోడల్ పబ్లిక్ స్కూల్ గా ఏర్పాటు చేసేలా కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం వంగూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ అభివృద్ధి పనులపై అధికారులు పాఠశాల అభివృద్ధి కమిటీతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... రాష్ట్రంలోని ప్రథమంగా నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండల కేంద్రంలో నర్సరీ నుంచి ఇంటర్ వరకు క్యాంపస్ విద్యాలయంగా, వంగూరు మండల పరిధిలోని పోల్కంపల్లి లో ఏర్పాటు చేయనున్న తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం 25 కోట్ల రూపాయలతో నిర్మించే అధునాతన భవనాలను కమిటీ సభ్యుల ఆధ్వర్యంలోని నిర్మించడం అత్యంత ప్రత్యేకమైన విశేషంగా కలెక్టర్ తెలిపారు. తెలంగాణ పబ్లిక్ మోడల్ స్కూల్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అందుకు అనుగుణంగానే పనులు వేగవంతం చేసి నిర్మాణ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులకు



దేవరకద్ర, డిసెంబర్ 31 (నిజాయితీ) :
దేవరకద్ర నియోజకవర్గం
బూత్‌పూర్, ముసాపేట, అడ్డకల్ మండలాల్లో
నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులకు
ఆత్మీయ సమ్మేళనం మరియు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమం దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ మధుసూదన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ సంజీవ్ ముదిరాజ్ గారు హాజరై, నూతనంగా ఎన్నికై గెలుపొందిన సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. సర్పంచ్ ఉప సర్పంచ్ లు శ్రీ సంజీవ్ ముదిరాజ్ గారికి జన్మదిన శుభకాంక్షలు తెలిపరు ఈ సందర్భగా వారు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో బూతుపూర్ మండల అధ్యక్షుడు: శ్రీనివాస్ రెడ్డి, మూసాపేట మండల అధ్యక్షుడు: శెట్టి శేఖర్ అడ్డకల్ మండల అధ్యక్షుడు: శ్రీహరి స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

TGTEL/25/A3750
... నిజమే ...
# నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక
గురువారం, జనవరి 01, 2026



## ఊరవతల జాతర ఊరిలో ఆంక్షలు జాతర పేరుతో ఉపాధి కోల్పోనున్న గ్రామస్తులు

**స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 31 :** వారంతా రెక్కాడితేగాని డొక్కాడని బడుగు జీవులు. బుక్కెడు బువ్వ, గుక్కెడు నీళ్ల కోసం ఏరోజుకు ఆరోజు బతుకు దెరువు కోసం పోరాడే చిరు వ్యాపారులు వాళ్లు. కష్టం వస్తే తల్లీ నీవే దిక్కని ఆ తల్లులపై భారం వేసి కాలం వెళ్లదీస్తుంటారు. కానీ, ఇప్పుడు ఆ వన దేవతల జాతరే వారి పాలిట ఇబ్బందికరంగా మారింది. రెండేళ్ల కోసారి ప్రకృతి మధ్యన ఆహ్లాదకర వాతావరణంలో పంచభూతాల సాక్షిగా సమ్మక్క-సారలమ్మలను కుటుంబమంతా ఆ వనదేవతలను దర్శించుకుని వారికి ఇష్టమైన బంగారం (బెల్లం) సమర్పిస్తారు.ఎదురుకోళ్లను ఎగరవేసి తమ కష్టాలు కడతేర్చు తల్లి అంటూ కోట్లాదిమంది భక్తులు ఖర్చులను, కష్టాలను మరిచి ఆ వన దేవతలను వేడుకొని సంతోషంగా పండుగ జరుపుకుంటారు. ఇంతవరకు బాగానే ఉంది కానీ, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మినీ మేడారాలు జాతర జరిగే పరిసర గ్రామాలలోని ప్రజలు మాత్రం ఈ జాతర వస్తుందంటేనే వారిలో ఎక్కడలేని ఆందోళన మొదలవుతుంది. ఈ జాతర ఎప్పుడు ముగుస్తుందోనని ఎదురు చూస్తుంటారు. ఎందుకంటే ఏ పండుగ వచ్చినా చిరు వ్యాపారులు పండుగ పేరుపై ఎంతో కొంత సంపాదించుకుంటారు.టెండర్లతో ఉపాధి కోల్పుతున్న వైనం.కానీ ఈ జాతర పేరుతో గ్రామాలలోని వివిధ పార్టీలు, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వనదేవతల మొక్కులు తీర్చుకునే బంగారం (బెల్లం), కొబ్బరికాయలు, కోళ్లతో పాటు మద్యం టెండర్లు నిర్వహిస్తారు. దీంతో టెండర్లు దక్కించుకున్న వారు మాత్రమే సుమారు నెల రోజులకు పైగా జాతరలోనే కాకుండా గ్రామాలలో కూడా వారు మాత్రమే వాటిని విక్రయించాలి. చిరు వ్యాపారులు బెల్లం, కొబ్బరికాయలు, కోళ్లు, మద్యం అమ్మడానికి వీలు ఉండదు.



దీంతో చిరు వ్యాపారాలు నెల రోజులకు పైగా తమ ఉపాధి కోల్పోయి ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుంది.వృద్ధులు, దివ్యాంగులు ప్రతి గ్రామంలో సుమారు పదికి పైగా బెల్ట్ షాపులు నిర్వహిస్తుండగా కిరాణా షాపు, చికెన్ సెంటర్లు వంటి చిరు వ్యాపారులు ( కిరాణం షాపులు) నడుపుకుంటూ పిల్లలను చదివించుకుంటూ, బీపీ, షుగర్ వంటి అనేక వ్యాధులకు నెలకు వేలల్లో ఖర్చు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ టెండర్ల ద్వారా ఆ కుటుంబాలు జీవనోపాధి కోల్పోయి, రోజువారి ఖర్చుల తోపాటు రోగాలకు మందులు ఎలా అని ఆలోచన చేస్తూనే.. తాము కూడా పండుగను ఎలా జరుపుకోవాలని సతమామ మవుతున్నారు.జాతర మద్యం షాపులకు అనుమతులిచ్చేదెవరు? గ్రామాల్లో వృద్ధులు, దివ్యాంగులు కుటుంబానికి పెద్ద దిక్కు లేక జీవనోపాధి కరువై గ్రామాల్లో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వారిపై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి కేసు నమోదు చేస్తుంటారు. కానీ, జాతర టెండర్ల పేరుతో గ్రామంలో జాతర పరిసరాలలో ప్రభుత్వ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కోట్ల విలువైన మద్యం అమ్మకాలు చేస్తున్న వారిపై సంబంధించిన శాఖ అధికారులు మాత్రం చర్యలు తీసుకోరనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జాతరలోని మద్యం షాపులలో కల్తీ మద్యం అమ్మినా, ఇతర మండలాలను మద్యం తెచ్చినా, అధిక ధరలకు అమ్మకాలు చేపట్టిన ఏ అధికారి మాత్రం పట్టించుకోరు.గ్రామాల్లోని ఆంక్షలు పై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి..జాతర పేరుతో గ్రామాలలో టెండర్లు పిలిచి, టెండర్లు దక్కించుకున్న వారు మాత్రమే నెలరోజులకు పైగా బెల్లం, కొబ్బరికాయలు, మద్యం, కోళ్లు అమ్ముకునేలా గ్రామాల్లో పెట్టే ఆంక్షలు పై జిల్లా కలెక్ట చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. టెండర్లు దక్కించుకున్న వారు మాత్రమే జాతర పరిసరాల్లో వాటిని అమ్ముకునేలా చర్యలు చేపట్టి తమను ఆదుకోవాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ను వేడుకుంటున్నారు. పదిమంది పొట్ట కొట్టి ఒకరికి పెట్టమని ఏ దేవుడు కూడా చెప్పడని, జాతర పేరుతో తమ గ్రామాల్లో అదే జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండుగలంటేనే ఆదాయం, ఖర్చు రెండు ఉంటాయి కానీ, టెండర్ల పేరుతో తమకు ఉపాధి లేక ఆధాయం కోల్పోవడంతో, ఖర్చులను భరించడం కష్టంగా ఉంటుందన్నారు. పండుగల పేరుతో అప్పులు చేసి సంతోషాన్ని పొందాల్సి వస్తుందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఐ బొమ్మ రవి కస్టడీ రిపోర్ట్‌లో కీలక అంశాలు

**హైదరాబాద్, డిసెంబర్ 31:** ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టును పోలీసులు బుధవారం కోర్టుకు సమర్పించారు. అందులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. రెండు రకాలుగా సినిమా ప్రింట్‌ను రవి కొనుగోలు చేశారు. నార్మల్ ప్రింట్‌కు 100 డాలర్లు, హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించాడు. అతడికి సంబంధించిన ఏడు ఖాతాలను పోలీసులు గుర్తించారు. వాటిలో రూ.13.40 కోట్ల నగదు ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. బెట్టింగ్ యాడ్‌ల ద్వారా రూ.1.78 కోట్లు కూడబెట్టినట్లు గుర్తించారు. ఇక ఐబొమ్మ రవి సోదరి చంద్రికకు రూ. 90 లక్షల నగదు పంపినట్లు పోలీసులు అతడి ద్వారా తెలుసుకున్నారుఅయితే ఈ నగదు లావాదేవీలన్నీ ఐబొమ్మ రవి డాలర్ల రూపంలోనే చేసినట్లు గుర్తించారు. ఇక రాకేష్ అనే వ్యక్తి ద్వారా ట్రైడ్ మార్క్ లైసెన్స్, బెట్టింగ్, పైరసీ ద్వారా వచ్చిన నగదుతో రవి జల్సాలు చేసినట్లు పోలీసులు కనుగొన్నారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోనే రవి ఆఫీస్ నడిపినట్లు కస్టడీ రిపోర్టులో పోలీసులు స్పష్టం చేశారు. దాదాపు 12 రోజుల కస్టడీ అనంతరం మంగళవారం అతడిని జైలుకు పోలీసులు తరలించారు. ఈ కస్టడీలో ఐ బొమ్మ రవి కీలక అంశాలు వెల్లడించారు. వాటిని తమ కస్టడీ రిపోర్టులో పొందుపరిచిన అంశాలను కోర్టుకు పోలీసులు అందజేశారు. ఈ మొత్తంలో దాదాపు రూ. 10 కోట్లు విలాసవంతంగా గడపడానికి ఖర్చు చేశాడు. హైఫై పబ్‌లు, ఫైవ్ స్టార్ హోటళ్లలోనే బస చేయడం ద్వారా లగ్జరీ లైఫ్ ఎంజాయి చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడించారు. ప్రస్తుతం రవి అకౌంట్‌లో రూ. 3 కోట్ల నగదును పోలీసులు ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే.



## యూట్యూబర్ అన్వేష్‌పై పంజాగుట్ట, ఖమ్మం పీఎస్‌ల్లో కేసులు నమోదు

**హైదరాబాద్ :** యూట్యూబర్ అన్వేష్‌పై హైదరాబాద్ లోని పంజాగుట్ట, ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ దేవతలు, మహిళలను కించపరిచేలా మాట్లాడాడని అన్వేష్‌పై ఫిర్యాదులు అందడంతో రెండు కేసులు నమోదు చేశారు.దేవీ దేవతలను యూట్యూబర్ అన్వేష్ దూషించాడని సినీ నటి, బీజేపీ నాయకురాలు కరాటే కళ్యాణి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కల్యాణి ఫిర్యాదుపై బీఎన్ఎస్ 352, 73, 299, ఐటీ యాక్ట్ 67 కింద కేసు నమోదు చేసుకున్నారు. దీనిపై త్వరలోనే అన్వేష్‌కు పంజాగుట్ట పోలీసులు నోటీసులు జారీ చేయనున్నారు.ఇదిలా ఉంటే యూట్యూబర్ అన్వేష్‌పై ఖమ్మం జిల్లా దానవాయిగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఖమ్మం అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. యూట్యూబర్ అన్వేష్ చేసిన వ్యాఖ్యలు సామాజిక భావోద్వేగాలను దెబ్బతీసేలా ఉన్నాయని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఆ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు సేకరించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని ఖమ్మం అర్బన్ పోలీసులు వెల్లడించారు.




## యూరియా పంపిణీపై కీలక నిర్ణయం

**హైదరాబాద్ :** గత వానాకాలం సీజన్‌లో యూరియా కోసం రైతులు ఎన్ని ఇబ్బందులు పడ్డారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. యూరి యా కోసం రైతులు... గంటల తరబడి కిలోమీటర్ల మేర క్యూలో నిల్చుని... పడిగాపులు కాశారు. దీనిపై విపక్షాల నుంచే కాక ప్రజల నుంచి కూడా పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చింది. దీంతో యాసంగి సీజన్ యూరియా పంపిణీ కోసం రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. యూరియా కొరతతో వర్షాకాలంలో ఇబ్బందులు పడిన రైతుల అనుభవాలను దృష్టిలో ఉంచుకున్న ప్రభుత్వం... ఈ యాసంగి సీజన్‌లో ఎరువుల పంపిణీ సజావుగా జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో యాసంగి సాగు ప్రారంభమైంది. తెలంగాణ వ్యాప్తంగా అన్నదాతలు... 3.95 లక్షల ఎకరాల్లో వరి, 5.45 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు ప్రారంభించారు. ఈ క్రమంలో తొలి విడత యూరియా పంపిణీ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో యూరియా సరఫరాకు సంబంధించి రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎకరాకు మూడు బస్తాల యూరియా సరఫరా చేయాలని వ్యవసాయశాఖ నిర్ణయించింది. రబీ సీజన్ కోసం కేంద్రం కేటాయించిన 20.10 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులలో 10.40 లక్షల మెట్రిక్ టన్నులు యూరియానే ఉంది.ఈ క్రమంలో యూరియా పంపిణీలో పారదర్శకత పెంచడానికి...




అలానే అక్రమాలకు చెక్ పెట్టడం కోసం... ప్రతి రైతుకు ఎకరాకు మూడు బస్తాల చొప్పున యూరియా అందేలా 'ఫెర్టిలైజర్ యాప్'ను వ్యవసాయశాఖ ప్రవేశపెట్టింది. దీని కోసం పైలెట్ ప్రాజెక్ట్‌గా ముందుగా ఐదు జిల్లాల్లో యాప్ ద్వారా యూరియా పంపిణీ ప్రారంభించారు. నల్లగొండ, ఆదిలాబాద్, పెద్దపల్లి, జనగామా, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 82,059 మంది రైతులు ఈ యాప్ ద్వారా 2,01,789 యూరియా బస్తాలను కొనుగోలు చేశారు.మిగతా జిల్లాల్లో కూడా యాప్ బుకింగ్ ద్వారా యూరియా పంపిణీ చేయాలని భావించినా... రైతుల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉండటంతో, వారి అవసరాలకు అనుగుణంగా పట్టా పాస్‌పుస్తకం ఆధారంగా రేషన్ పద్ధతిలో సరఫరా చేయాలని నిర్ణయించారు. వరితో పాటు మొక్కజొన్న, ఇతర పంటలకు కూడా పంట విస్తీర్ణానికి తగినట్లుగా యూరియా సరఫరా చేయనున్నారు.మంత్రి తుమ్మల ఆదేశాల మేరకు, అన్ని జిల్లాల్లో కలెక్టర్ల పర్యవేక్షణలో యూరియా చేసింది. గత వానాకాలంలో మాదిరి ఈ సంవత్సరం యూరియా కొరత ఏర్పడకుండా, ఈసారి సరఫరాను మెరుగుపరచడానికి అధికారులు ముందు నుంచే రేషన్ పద్ధతిని అమలు చేస్తున్నారు. యూరియా కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అందరికీ సరిపడా యూరియా అందుబాటులో ఉంటుందని అధికారులు భరోసా ఇస్తున్నారు.యాప్ ద్వారా పంపిణీ చేయడం వల్ల మధ్యవర్తుల ప్రమేయం తగ్గి, రైతులకు నేరుగా ఎరువులు అందుతాయని ఆశిస్తున్నారు. ఈ కొత్త విధానం వల్ల ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, రైతులు ఇబ్బందులు పడకుండా పంటలు సాగు చేసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.

## పోలీసు కుటుంబాల సంక్షేమానికి కృషి



**సూర్యాపేట టౌన్, డిసెంబర్ 31 :** పోలీస్ సిబ్బంది, వారి కుటుంబాల సంక్షేమానికి పోలీసు శాఖ కృషి చేస్తుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నర్సింహ తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇటీవల నాగారం పోలీస్ స్టేషన్‌లో పని చేస్తూ రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన కానిస్టేబుల్ కమలాకర్ కుటుంబానికి పోలీసు చేయూత పథకం ద్వారా రూ.2 లక్షల చెక్కు అందజేసి మాట్లాడారు. చేయూత పథకం నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బంది ప్రతి నెల తమ జీతం నుండి విరాళం అందిస్తూ పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తునందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, డీఎస్పీలు ప్రసన్నకుమార్, శ్రీనివాస్ రెడ్డి, నరసింహ చారి, ఏఓ మంజు భార్గవి, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామచందర్ గౌడ్, ఆర్ ఎస్ఐ సాయిరాం పాల్గొన్నారు.

## దుర్గం చెరువు కబ్జా చేసి మట్టితో నింపి.. ఖాళీ స్థలంతో నెలకు రూ. లక్షల్లో సంపాదన!

**హైదరాబాద్:** ఐటీ కారిడార్‌లోని మాధాపూర్ పరిసరాల్లో ఎంతో అందంగా కొండల మధ్య ఉండే దుర్గం చెరువును ఆక్రమణదారుల చెర నుంచి విడిపించేందుకు హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. ఇనార్బిట్ మాల్ వైపు ఉన్న చెరువు భూముల్లో సుమారు 5 ఎకరాల మేర జరిగిన కబ్జాలను మంగళవారం అధికారులు తొలగించారు. ఈ భూమిని మట్టితో నింపి.. వాహనాల పార్కింగ్ స్థలంగా మార్చి నెలకు దాదాపు 50 లక్షల రూపాయల వరకు అద్దెలు వసూలు చేస్తున్న అక్రమ దందాకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెక్ పెట్టారు.క్రమంగా కుంచించుకుపోయిన చెరువు చారిత్రక ఆధారాల ప్రకారం గోల్కొండ కోటలో నివసించే రాజవంశీయులకు ఈ దుర్గం చెరువు నుంచే తాగునీరు సరఫరా అయ్యేది. ఒకప్పుడు 160 ఎకరాల విస్తీర్ణంలో కళకళలాడిన ఈ చెరువు.. ప్రస్తుతం కేవలం 116 ఎకరాలకే పరిమితమైంది. ఎన్ఆర్ఎస్సీ అందించిన ఉపగ్రహ చిత్రాల ప్రకారం.. 1976 నుండి ఇప్పటివరకు వివిధ దశల్లో ఈ చెరువు ఆక్రమణకు గురైంది.



1976 నాటికే 29 ఎకరాలు కబ్జా అవ్వగా.. 1995 తర్వాత మరో 10 ఎకరాలు, గత కొన్నేళ్లలో మరో 5 ఎకరాలు కబ్జాదారుల పాలైంది. ప్రస్తుతం కేవలం ఒక దిశలో తప్ప మిగిలిన మూడు వైపులా అక్రమ నిర్మాణాలు వెలిశాయి.పార్కింగ్ దందా, ఆక్రమణల తీరు దుర్గం చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో మట్టిని ఏకంగా 10 నుంచి 15 మీటర్ల ఎత్తు వరకు పోసి చెరువును పూడ్చివేశారు. ఇలా ఆక్రమించిన స్థలాన్ని ఒక ప్రజాప్రతినిధి తనదిగా చెప్పుకుంటూ.. అక్కడ స్కూల్ బస్సులు, ఐటీ కంపెనీల వాహనాల పార్కింగ్ కోసం అద్దెకు ఇచ్చారు. ఎటువంటి భూ రికార్డులు లేకుండానే ఏటా చెరువు భూమిని ఆక్రమిస్తూ తన సొంత భూమి విస్తీర్ణాన్ని పెంచుకుంటూ పోయారు. ఈ ఆక్రమణల వల్ల చెరువు చుట్టూ నిర్మించాల్సిన వాకింగ్ ట్రాక్ పనులు కూడా నిలిచిపోయాయి.హైడ్రా అధి కారులు ప్రస్తుతానికి అక్కడ పార్కింగ్ చేసిన వాహనాలను ఖాళీ చేయించి.. ఆ స్థలానికి ఫెన్సింగ్ వేశారు. త్వరలోనే చెరువులో నింపిన మట్టిని పూర్తిగా తొలగించి.. నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోనున్నారు. హెచ్ఎండీఏ, సర్వే ఆఫ్ ఇండియా, రెవెన్యూ రికార్డులను పరిశీలించి చెరువు అసలు సరిహద్దులను ఖరారు చేసే పనిలో అధికారులు నిమగ్నమ య్యారు. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడటమే తమ ప్రాధాన్యతని.. ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని హైడ్రా హెచ్చరించింది.

## అర్హులకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి



**నల్లగొండ, డిసెంబర్ 31 :** ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేందుకు కృషి చేస్తానని నల్లగొండ జిల్లా నూతన కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా నూతన కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన బి.చంద్రశేఖర్‌కు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్, నల్లగొండ ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు.వెంకటేశ్వర్లు, డీఈఓ భిక్షపతి, డీసీసీ బ్యాంక్ సీఈఓ శంకర్ నాయక్, కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్, నల్లగొండ తాసీల్దార్ పరశురాం, ఈ- జిల్లా మేనేజర్ దుర్గారావు, కలెక్టర్ కార్యాలయ విభాగాల అధిపతులు, జిల్లా కలెక్టర్ సీసీలు ప్రసాద్, కరుణాకర్ రెడ్డి, పలువురు మీడియా ప్రతినిధులు పూల మొక్కలు, పుష్ప గుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

## పొంకనాల రేవంత్‌రెడ్డి రైతులను అరిగోస పెడుతుండు

**త్రిపురారం :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎమెమ్మెల్యే నోముల భగత్ విమర్శలు గుప్పించారు. రైతులకు ఎరువులు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలు వర?నాతీతమని అన్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని త్రిపురారం మండలంలో పార్టీ స్థానిక నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.ఈ సందరరేగా సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. పొంకనాల రేవంత్‌రెడ్డి యాప్ పేరుతో రైతులను అరిగోస పెడుతున్నడని ఆవేదన వ్యక్తంచేశారు. ఆ యాప్ వాడటం తెల్వక రైతులు ఇబ్బందులు పడుతున్నరని చెప్పారు. యాప్‌లో ఎకరాకు మూడు బస్తాల యూరియాకు బదులు ఒక బస్తా మాత్రమే ఫీడ్ చేసుకునేలా సెట్ చేశారని ఆరోపించారు. పోనీ ఒక బస్తా అయినా తీసుకుందామని, యాప్‌లో ఫీడ్



చేయించుకుని ఎరువుల దుకాణానికి వెళ్తే.. అక్కడ స్టాక్ లేదని చెబుతున్నారని విమర్శిం చారు.యాప్‌లో స్టాక్ చూపిస్తున్నదని, స్టోర్‌కు మాత్రం యూరియా రాలేదని ఎరువుల దుకాణదార్లు జవాబిస్తున్నారని భగత్ చెప్పారు. ఈ చేతగాని రేవంత్‌రెడ్డి ప్రభుత్వంవల్లే రైతులకు ఈ ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా రేవంత్ సర్కారు యాప్‌లను తీసేసి రైతులకు మునుపటిలాగే నేరుగా యూరియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

## న్యూ ఇయర్ వేడుకల్లో హద్దుమీరితే ఇక



**అనంతపురం:** ఆంగ్ల నూతన ఏడాది వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని, 31న అర్ధరాత్రి 1 గంట వరకూ మాత్రమే అనుమతి ఉంటుందని ఎస్పీ జగదీష్ పేర్కొన్నారు. టపాసులు, డీజేలు నిషేధమని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. న్యూ ఇయర్– 2026 వేడుకలు ప్రజలు ఇళ్లలోనే ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. జాగ్రత్తలు పాటిస్తూ...ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతపురం నగరంతోపాటు అన్ని మున్సిపాలిటీలు, పట్టణాలు, మండలాల్లో ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు.జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఉంటుందని తెలిపారు. సీసీ కెమెరాలు, డ్రోన్ కెమరాల పర్యవేక్షణ ఉంటుందన్నారు. మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికి మూసివేయాలన్నారు. ఎవరూ రహదారులను బ్లాక్ చేసి వేడుకలు నిర్వహించవద్దన్నారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, ట్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ తొలగించి వాహనాలు నడపడం వంటి కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## హిందూ ధర్మం, సనాతన ఆచారాలకు లోటు జరిగితే సహించం: మంత్రి ఆనం

**నెల్లూరు, డిసెంబర్ 31:** కోనసీమ జిల్లా ద్రాక్షారామంలోని బీమేశ్వరస్వామి ఆలయంలో శివలింగాన్ని ధ్వంసం చేయడం ద్వారా హైందవుల మనోభావాలు దెబ్బదీశారని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మండిపడ్డారు. ఈ ఘటనకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించామన్నారు. సీసీ కెమెరా ఆధారంగా దోషులను గుర్తిస్తున్నట్లు తెలిపారు. బుధవారం నెల్లూరులో టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద రవి చంద్ర, స్థానిక లోక్‌సభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. బైక్‌పై వచ్చిన వ్యక్తి తనని గుర్తు పట్టకుండా.. ముఖాన్ని దాచుకొని వచ్చినట్టు నిర్ధారణకు అధికారులు వచ్చారన్నారు. ఆలయంలో వ్యక్తిపై ఉన్న కోపాన్ని ఇలా విధంగా చూపినట్టు గుర్తించారని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ శివలింగన్ని ఏర్పాటు చేసి పూజలు జరిపించారని వివరించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహంతో ఉన్నారని చెప్పారు.ఇక నంద్యాలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో దేవుడి అలంకరణ కోసం వినియోగించే వస్తువులు నకిలీ వెండి వస్తువులని తేలిందన్నారు. వెండి ఆభరణాలు.. ఎలా నకిలీ వస్తువులుగా మారాయనే దానిపై విచారణ జరిపిస్తున్నామని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై కేసులు నమోదు చేయాలని



ఇప్పటికే ఎండోమెంట్ అధికారులకు ఆదేశించామని గుర్తు చేశారు.సింహాచలం శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రసాదం తయారీ కౌంటర్లో తప్పు చేసిన వ్యక్తిపై చర్యలకు ఇప్పటికే ఆదేశించామని వివరించారు. ప్రసాదంపై భక్తుల ఆరోపణలకి స్పందించాల్సిన అధికారి.. వారిపై దురుసుగా ప్రవర్తించడం కరెక్ట్ కాదన్నారు. హిందూ ధర్మం, సనాతన ఆచారాలకు లోటు జరిగితే ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని ఆయన హెచ్చరించారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా గత ఏడాది వైష్ణవ ఆలయాలను 5.5 లక్షల మంది భక్తులు దర్శించుకుంటే... ఈ ఏడాది 7.5 లక్షల మంది ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారని గణాంకాలతో సహా వివరించారు. ప్రజల్లో ఆధ్యాత్మికంపై నమ్మకం పెరుగుతుంది. ఇది ప్రభుత్వ పాలనకు అద్దం పడుతుందని సంతోషం వ్యక్తం చేశారు. తిరుమలలో మంగళవారం ఆన్ లైన్ ద్వారా అవకాశం పొందిన 75 వేల మంది ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారన్నారు. రామరాజ్య స్థాపనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పెద్ద పీట వేస్తున్నారని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలన్నింటిని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని పునరుద్ఘాటించారు. రాష్టంలో అభివృద్ధి, సంక్షేమం.. రెండు ఒకదానితో మరొకటి పోటీపడుతున్నారు. ప్రజలకి రూ. వేల కోట్లు అనేక పథకాలు ద్వారా పంపిణీ చేశామన్నారు.ఏఎస్ పేటలో అభివృద్ధి జాతర జరుగుతోందని ఎంపీ వీపీఆర్ తెలిపారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి జాడే కనిపించలేదని గుర్తు చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఒక రోజు ముందే సీఎం చంద్రబాబు పింఛన్ల పంపిణీ చేశారని వివరించారు. ఆర్థికలోటు ఉన్నప్పటికీ ఇతర రాష్ట్రాలతో పోటీ పడి అభివృద్ధి చేస్తున్నామని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద రవి చంద్ర తెలిపారు. ప్రతిపక్ష పార్టీ కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతూ దుష్ప్రచారం సాగిస్తుందని వైసీపీపై మండిపడ్డారు.

## ఎమ్మెల్యే ప్రసాద్ మండిపాడు వీధి రౌడీల్లా వైసీపీ నేతలు, కార్పొరేటర్లు



**అనంతపురం:** కొందరు వైసీపీ నాయకులు, కార్పొరేటర్లు వీధి రౌడీల్లా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మండిపడ్డారు. టీడీపీ అర్బన్ కార్యాలయంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 126 మంది క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జులకు ఎమ్మెల్యే ప్రశంసా పత్రాలు అందించారు. ఆయన మాట్లాడుతూ... సుపరిపాలన కార్యక్రమాన్ని అనంతపురం పార్లమెంట్‌లోనే అర్బన్ నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలిపారన్నారు. సూపర్ సిక్స్–సూపర్‌హిట్ సభ విజయవంతం చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో 50 డివిజన్ల, నాలుగు పంచాయతీల్లో మనమే విజయం సాధించాలన్నారు.నగరంలోని కొందరు వైసీపీ నాయకులు, కార్పొరేటర్లు వీధిరౌడీల్లా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం అని చెప్పుకునే మాజీ ఎమ్మెల్యే అనంత వైసీపీ కార్యకర్తలను రెచ్చగొట్టి స్టేషన్ మీదకుపంపుతున్నారంటూ ఫైర్ అయ్యారు. వీధి రౌడీల్లా పోలీసులపై దూషణలకు దిగుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులపై ఎలా దౌర్జన్యం చేస్తారంటూ ఆయన ని లదీశారు. తామే అక్రమ కేసులు పెట్టి ఉంటే ఒక్క నాయకుడు కూడా ఇప్పుడు ఇలా రోడ్ల మీదకు వచ్చి మాట్లాడేవారు కాదన్నారు.

## చెప్తే విన్నారా ఫలితం అనుభవిస్తున్నారు కొడాలి నాని, వంశీపై టీడీపీ సీనియర్ లీడర్

వైసీపీ నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ గురించి తెలుగు రాజకీయాలపై కనీస అవగాహన ఉన్నవారికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏ పార్టీలో ఉన్నా కూడా దూకుడైన రాజకీయాలతో పాలిటిక్స్‌లో తమదైన ముద్ర వేశారిద్దరూ. తెలుగుదేశం పార్టీ అంటే విరుచుకుపడే ఈ ఇద్దరు నేతలు.. గతంలో టీడీపీలో పనిచేసిన వారే కావడం విశేషం. అయితే వివిధ రాజకీయ పరిస్థితులు, పరిణామాల మధ్య వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన కొడాలి నాని , వల్లభనేని వంశీ.. వైఎస్ జగన్‌కు నమ్మకస్తులుగా మారిపోయారు. వైఎస్ జగన్ మంత్రివర్గంలో కొడాలి నాని మంత్రిగా కూడా పనిచేశారు. ఇక 2024 ఎన్నికల్లో పక్కాగా గెలుస్తామని అనుకున్న ఇద్దరు నేతలు.. ఓటమి పాలయ్యారు.అటు గుడివాడ నుంచి కొడాలి నాని.. ఇటు గన్నవరం నుంచి వల్లభనేని వంశీ టీడీపీ అభ్యర్థుల చేతిలో ఓటమి చవిచూశారు. ఆ తర్వాత వల్లభనేని వంశీని పలు కేసులు చుట్టుముట్టడం.. ఆయన జైలుకు వెళ్లడం కూడా



తెలిసిందే. ఇక కొడాలి నాని అనారోగ్యానికి గురై.. ఆపరేషన్ చేయించుకుని ప్రత్యక్ష రాజకీయాల నుంచి ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. అయితే ఈ ఇద్దరు నేతలపై టీడీపీ సీనియర్ నేత కీలక వ్యాఖ్యలు చేశారు. టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి గోరంట్ల బుచ్చయ్య చౌదరి .. కొడాలి నాని, వల్లభనేని వంశీపై కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం రాజమండ్రిలో విలేకర్లతో మాట్లాడిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి కీలక వ్యాఖ్యలు చేశారు.కొడాలి నాని, వల్లభనేని వంశీకి నోరు అదుపులో పెట్టుకోమని గతంలో చాలాసార్లు చెప్పానన్న గోరంట్ల బుచ్చయ్య చౌదరి.. తన మాట వినకపోవటంతో ఇప్పుడు ఫలితాన్ని అనుభవిస్తున్నారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. అలాగే ఎన్ని అవమానాలు ఎదురైనా, ఇబ్బందులు వచ్చినా కూడా ఏపీలో కూటమి కొనసాగుతుందని గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్పష్టం చేశారు. వైఎస్ జగన్‌ను మరోసారి అధికారంలోకి రానివ్వబోమని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు విజనరీ లీడర్ అని అభివర్ణించిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి.. ఈ విషయాన్ని పవన్ కళ్యాణ్ అర్థం చేసుకుని, చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తున్నారని చెప్పుకొచ్చారు. అయితే కూటమి సఖ్యతను చెడగొట్టేందుకు వైసీపీ యత్నిస్తోందని ఆరోపించారు.

## శివలింగం ధ్వంసం ఘటన నిందితుడి అరెస్ట్



**అమలాపురం, డిసెంబర్ 31:** ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కపాలేశ్వర స్వామి శివలింగం ధ్వంసం కేసులో పోలీసులు పురోగతి సాధించారు. 24 గంటల్లోనే కేసును ఛేధించి.. నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ కేసుపై అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మీడియాతో మాట్లాడుతూ.. ఆలయ ఉద్యోగులతో వివాదాలే శివలింగం ధ్వంసానికి కారణమని తెలిపారు. ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయంలో శివలింగం ధ్వంసం కేసులో రామచంద్రపురం మండలం తోటపేటకు చెందిన శీలం శ్రీనివాస్‌ను అరెస్ట్ చేశామన్నారు.ఇంటి వద్ద ఆలయ ఉద్యోగులతో పంట కాలువ స్థలం వివాదం నేపథ్యంలోనే ఈ సంఘటన జరిగిందని వెల్లడించారు. ఆలయ పూజారి శివలింగానికి పూజ చేయడం చూసి రాత్రి ఒంటిగంట సమయంలో శ్రీనివాస్ శివలింగాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు.ల మీదకు వెళుతుందని పక్కా ప్రణాళికతో నిందితుడు శివలింగాన్ని ధ్వంసం చేసినట్లు చెప్పారు. శ్రీనివాస్‌కు ఎటువంటి రాజకీయ నేపథ్యం లేదని ఎస్పీ స్పష్టం చేశారు. అలాగే ఈ కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసులకు ఎస్పీ రాహుల్ మీనా రివార్డులు అందజేశారు.


## వైసీపీ కీలక నేత చెప్పాడనే ఆయన అకౌంట్‌లో డబ్బులు వేశాం

**తిరుమల :** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడిన కేసులో కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని సిట్ అధికారులు నెల్లూరులో ప్రశ్నించారు. ప్రశాంతిరెడ్డి 2019 సెప్టెంబర్ నుండి నాలుగు నెలల పాటు టీటీడీలో కొనుగోళ్ల కమిటీ సభ్యురాలిగా పనిచేశారు. ఈ సమయంలో జరిగిన నెయ్యి కొనుగోళ్లపై అధికారులు ఆరా తీశారు. ముఖ్యంగా నెయ్యి కొనుగోళ్లకు టెండర్లు ఎలా పిలిచారు, ఆ ప్రక్రియలో పాటించిన విధివిధానాలు ఏమిటని ప్రశాంతిరెడ్డిని అధికారులు అడిగినట్లు తెలుస్తోంది. అప్పటి టీటీడీ ఛైర్మన్, కొనుగోళ్ల కమిటీలోని ఇతర సభ్యులను ప్రశ్నిస్తున్న సమయంలోనే, ఆమెను కూడా విచారణకు పిలిచారు. ఈ కేసులో కల్తీ నెయ్యి సరఫరాకు సంబంధించి పూర్తి వివరాలు రాబట్టే పనిలో ఉన్నారు సిట్ అధికారులు.టీటీడీ మాజీ ఛైర్మన్, వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ చిన్న అప్పన్న బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయడంపై ప్రశాంతిరెడ్డి వివరణ ఇచ్చారు. ఒక కీలక వైఎస్సార్‌సీపీ నాయకుడి అభ్యర్థన మేరకే ఈ డబ్బులు జమ చేశామని.. మానవతా ద ృక్పథంతోనే ఈ సహాయం చేశామని ఆమె తెలిపారు. గతంలో వైఎస్సార్‌సీపీకి చెందిన ఒక ముఖ్య నాయకుడు అడిగినందువల్లే చిన్న అప్పన్న ఖాతాలో డబ్బులు వేశామని ప్రశాంతిరెడ్డి చెప్పారు.




మొదట్లో నెలకు 50 వేల రూపాయలు, ఆ తర్వాత 25 వేల రూపాయలు చొప్పున కొంతకాలం ఇచ్చామని ప్రశాంతి రెడ్డి వివరించారు. తాము చాలా మందికి సహాయం చేస్తామని, అందులో భాగంగానే చిన్న అప్పన్నకు కూడా ఆర్థిక సహాయం చేశామన్నారు. చిన్న అప్పన్న తమ వద్ద ఎప్పుడూ పనిచేయలేదని, ఆయన తమకు పీఏగా కూడా లేరని ప్రశాంతిరెడ్డి స్పష్టం చేశారు. అంతేకాకుండా, చిన్న అప్పన్నకు ఢిల్లీలో ఉద్యోగం ఇప్పించాలని తాము సిఫార్సు చేయలేదని కూడా ఆయన చెప్పారు. టెండర్ నిబంధనలను సులభతరం చేసినప్పుడు తాను కొనుగోళ్ల కమిటీలో సభ్యుడిగా లేనని ప్రశాంతిరెడ్డి తెలిపారుకల్తీ నెయ్యి కేసులో ఈ నెల 23న టీటీడీ మాజీ బోర్డు సభ్యుడు, మంత్రి పార్థసారథిని సిట్ అధికారులు ప్రశ్నించారు. 2019 సెప్టెంబర్ నుంచి రెండేళ్లపాటు టీటీడీ పాలకమండలిలో సభ్యుడిగా ఉన్న పార్థసారథి.. అప్పట్లో కొనుగోళ్ల కమిటీలోనూ సభ్యుడిగా వ్యవహరించారు. కొవిడ్ మహమ్మారి ప్రారంభమైన తర్వాత, అంటే 2020 మార్చి నుంచి తాను టీటీడీ బోర్డు వ్యవహారాల్లో చురుగ్గా పాల్గొనలేదని మంత్రి పార్థసారథి సిట్‌కు వివరించారు. కల్తీ నెయ్యి కొనుగోళ్ల గురించి తనకు ఎటువంటి సమాచారం లేదని ఆయన స్పష్టం చేశారు. అధికారులే అన్ని కొనుగోళ్లు, ఇతర వ్యవహారాలను చూసుకుంటారని, తమకు వాటిపై అవగాహన ఉండదని ఆయన చెప్పినట్లు తెలుస్తోంది.

## చీకటి పాలన నుంచి పారదర్శక పాలన దిశగా



**ఎన్టీఆర్ జిల్లా:** కూటమి సర్కార్ పాలనలో రాష్ట్రం చీకటి పాలన నుంచి పారదర్శక పాలన దిశగా ముందుకు సాగుతోందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాడు అన్ని రంగాల్లోనూ వెనుకబడిన రాష్ట్రాన్ని.. సీఎం చంద్రబాబు నాయుడు తిరిగి గాడిలో పెట్టారని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ.. అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం.. అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పెట్టుబడులు, భారీ ప్రాజెక్టులతో పాటూ రూ.1.35 లక్షల కోట్లతో విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాట యయ్యాయని గుర్తుచేశారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. అలాగే విద్య వ్యవస్థలో పెను మార్పులు చోటు చేసుకున్నాయని దేవినేని పేర్కొన్నారు.

## ఒకే మండలంలో తహసీల్దార్ సహా 21మంది ప్రభుత్వ ఉద్యోగులకు షాక్

**అనకాపల్లి జిల్లా:** ఏపీ ప్రభుత్వం ఒకే మండలంలో పనిచేసిన అధికారులు, ఉద్యోగుల సహా 21మందిపై చర్యలకు ఆదేశించింది. 2020 సెప్టెంబర్ 2న ఏసీబీ తనిఖీలు నిర్వహించింది. అయితే విశాఖపట్నం జిల్లా (ప్రస్తుత అనకాపల్లి జిల్లా) కశింకోట మండలంలో కూడా అధికారులు దాడులు చేయగా.. లోటుపాట్లను గుర్తించారు. ప్రైవేట్ వ్యక్తిని ప్రభుత్వ అనుమతి లేకుండా కంప్యూటర్ ఆపరేటర్‌గా నియమించారని తేలింది. అంతేకాదు మరికొన్ని లోపాలను గుర్తించారు. కశింకోట మండలంలో పనిచేసిన తహసీల్దార్ సుధాకర్.. ప్రభుత్వ అనుమతి లేకుండానే ఒక ప్రైవేట్ వ్యక్తిని కంప్యూటర్ ఆపరేటర్‌గా నియమించి, వారికి నెలవారీ జీతం కూడా చెల్లించినట్లు విచారణలో తేలింది. ఇది తీవ్రమైన అవినీతి చర్యగా పరిగణించారు.డిప్యూటీ తహసీల్దార్ (డీటీ), మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్‌ఐలు) కూడా హాజరు రిజిస్టర్ నిర్వహణలో, పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీలో, మీసేవ దరఖాస్తులను సకాలంలో ప్రాసెస్ చేయడంలో విఫలమయ్యారు. వారి కార్యాలయాల్లో బీరువాలో, చేతి సంచుల్లో డబ్బుల్ని కూడా ఏసీబీ అధికారులు గుర్తించారు. పట్టాదారు పాస్‌పుస్తకాలను బాక్సుల్లో పెట్టి, వాటిని రిజిస్టర్‌లో నమోదు చేయకుండానే ఉంచడం, ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను డౌన్‌లోడ్ కూడా చేసుకోకుండానే గడువు ముగిసే సమయానికి తిరస్కరించడం వంటి నిర్లక్ష్య బయటపడింది.ఆ జిల్లా రైతులకు అలర్ట్.. 63 గ్రామాల్లో భూముల రీసర్వే.. జనవరి 2 నుంచి ప్రారంభం..కుల ధ్రువీకరణ పత్రాలు, మ్యుటేషన్, పట్టాదారు పాస్‌పుస్తకాల జారీ కోసం కూడా అధికారులు డబ్బులు వసూలు




చేసినట్లు ఆధారాలు లభించాయి. రికార్డులను కూడా సరిగా నిర్వహించలేదని గుర్తించారు. ఈ అవకతవకలపై ఆధారాలతో సహా కేసు నమోదు చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో మొత్తం 21 మంది రెవెన్యూ అధికారులు ఉన్నారు. వీరిలో పదవీ విరమణ చేసిన తహసీల్దార్ కూడా ఉన్నారు. ఆధారాలతో సహా కేసు నమోదు చేయగా..రాష్ట్రంలో రెండు మున్సిపాలిటీల గ్రేడ్ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. శ్రీ సత్యసాయి జిల్లాలోని కదిరి మున్సిపాలిటీ హోదా పెంచుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. స్పెషల్ గ్రేడ్‌లో ఉన్న కదిరి మున్సిపాలిటీ హోదాను సెలక్షన్ గ్రేడ్‌కు పెంచింది. గడిచిన రెండేళ్లలో మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాలను పరిగణలోకి తీసుకుని హోదాను పెంచుతూ నిర?యం తీసుకుంది. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూర్ మున్సిపాలిటీ హోదా గ్రేడ్ 3 నుంచి గ్రేడ్ 1 కు పెంచింది.2021 నుంచి వచ్చిన ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని హోదా పెంపుతూ నిర?యం తీసుకుంది. ఇవాల్టి నుంచే మున్సిపాలిటీ గ్రేడ్ పెంపు అమల్లోకి వస్తుందని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు పురపాలక పట్టణాభివ ృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. తాజాగా తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, ఇద్దరు ఆర్ఐలు, 14 మంది వీఆర్వోలు, సర్వేయర్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్వోలు మ్యుటేషన్ దరఖాస్తుల్ని పరిశీలించకుండానే తిరస్కరించినట్లు తేలిందట.. అలాగే డబ్బులు డిమాండ్ చేసినట్లు గుర్తించారట.. డబ్బులు ఇవ్వకపోతే దరఖాస్తుల్ని తిరస్కరించారట.. ఈ క్రమంలోనే క్రమశిక్షణా చర్యలకు ఆదేశించారు.

# అయోధ్యలో ప్రాణ్ ప్రతిష్ట ద్వితీయ వార్షికోత్సవం ఆలయంపై రాజ్‌నాథ్ పతాకావిష్కరణ



**అయోధ్య:** అయోధ్యలోని రామాలయంలో ప్రాణ్ ప్రతిష్ట ద్వాదశి కార్యక్రమంలో భాగంగా అన్నపూర్ణ ఆలయంపై కాషాయ పతాకాన్ని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ( బుధవారంనాడు ఆవిష్కరించారు. ప్రాణ్ ప్రతిష్ట ద్వితీయ వార్షికోత్సవంలో రాజ్‌నాథ్ చీఫ్ 'యజమాన్'గా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా రాజ్‌నాథ్ వెంట హాజరయ్యారు. దీనికి ముందు రాజ్‌నాథ్ సింగ్, యోగి ఆదిత్యనాథ్ కలిసి హనుమాన్‌గర్హి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం రామాలయంలోని రామ్‌లల్లాను దర్శించి పూజల్లో పాల్గొన్నారు. ఈ వారం ప్రారంభంలో మొదలైన ప్రాణ్ ప్రతిష్ట ద్వాదశి వేడుకలు శుక్రవారం వరకూ కొనసాగుతాయి. అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా 2024 జనవరి 22న జరిగింది. కోట్లాది మంది భక్తులు ఈ చారిత్రక ఘట్టాన్ని వీక్షించారు. రెండో వార్షికోత్సవం దగ్గరపడుతుండటంతో రామ్‌లల్లాను దర్శించుకునేందుకు 5 నుంచి 6 లక్షల మంది భక్తులు అయోధ్యకు వస్తారని శ్రీరామ్ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు అంచనా వేస్తోంది. అయోధ్యలో భద్రత కట్టుదిట్టవీవీఐపీ పర్యటనలను దృష్టిలో ఉంచుకుని అయోధ్యలో భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. స్థానిక పోలీసులు పలు అంచెల భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. అయోధ్యను 5 జోన్లు, 10 సెక్యూరిటీ సెక్టార్ల కింద విభజించినట్టు సిటీ ఎస్పీ సీపీ త్రిపాఠి తెలిపారు. ప్రతిచోటా నోడల్ ఆఫీసర్లను ఏర్పాటు చేశామని, వారు తమతమ ప్రాంతాల్లో జరిగే కార్యక్రమాలను పర్యవేక్షిస్తారని చెప్పారు. అయోధ్య వ్యాప్తంగా 3,000 మంది పోలీసులతో భద్రతావలయం ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పీలు, తొమ్మిది మంది సూపరింటెండెంట్లు, సుమారు 50 మంది ఇన్‌స్పెక్టర్లు, 150 మంది సబ్-ఇన్‌స్పెక్టర్లు, పెద్ద సంఖ్యలో కానిస్టేబుళ్లను మోహరించారు. అదనంగా 5 కంపెనీల పీఏసీ, పారామిలటరీ బగలగాలను అయోధ్యలో అందుబాటులో ఉంచారు. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లతో నిఘాను కట్టుదిట్టం చేశారు. కీలక ప్రాంతాల్లో యాంటీ-డ్రోన్ సిస్టమ్‌లను యాక్టివేట్ చేశారు.

# కలుషిత నీరు తాగి ఎనిమిది మంది మృతి 100 మంది పరిస్థితి విషమం



**మధ్యప్రదేశ్ :** ఇండోర్ లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. కలుషిత నీటిని తాగి ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 100 మందికిపైగా ఆసుపత్రి పాలయ్యారు. భగీరత్‌పుర కాలనీలో ఈ ఘటన చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. డిసెంబర్ 25 నుంచి 30 మధ్య ఈ మరణాలు నమోదయ్యాయి. డిసెంబర్ 25న మున్సిపల్ అధికారులు సరఫరా చేసిన కొళాయి నీటిలో ఓ విధమైన వాసన రావడాన్ని స్థానికులు గుర్తించారు. ఆ నీటిని తాగి పలువురు అస్వస్థతకు గురవడంతో అధికారులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న అధికారులు ఆ కాలనీకి చేరుకొని నీటిని పరిశీలించారు. నమూనాలను సేకరించి పరీక్షలకు పంపారు. అస్వస్థతకు గురైన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ పరిస్థితి విషమించి ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 100 మందికిపైగా ప్రజలు నగరంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారి పరిస్థితి ప్రస్తుతం ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, తాగునీటి పైపులైన్లలో మురుగునీరు కలవడంతోనే ఈ ఘటన చోటు స్థానిక మేయర్ తెలిపారు. ఘటనకు కారణమైన బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# 2026లోనైనా మంచి పాలన అందించండి'- కేంద్రంపై ఖర్గే వ్యంగ్యాస్త్రాలు



**బెంగళూరు :** కొత్త ఏడాది సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షు డు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. 2025లో బీజేపీ పాలనలో దేశం అనేక సమస్యలను ఎదుర్కొందని ఆరోపించారు. నూతన సంవత్సరంలోనైనా ప్రజలకు మంచి పాలన అందించాలని కేంద్రానికి సూచిం చారు. బుధవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడిన ఖర్గే, " 2026లో అందరికీ మంచిగా ఉండాలి. ప్రజలంతా సుఖసం తోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను. వచ్చే ఏడాదిలో ప్రభుత్వాలు నిజమైన మంచి పాలన అందించాలి" అని అన్నారు. అయితే అదే సమయంలో 2025లో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేస్తూ బీజేపీపై విరుచుకుపడ్డారు. నూతన సంవత్సర వేడుకల ముందు రోజు ఎక్స్ వేదికగా ఖర్గే సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. అందులో ఉపాధి హామీ, ఆర్థిక పరిస్థితి, నిరుద్యోగం, ఎన్నికల ప్రక్రియ, అంతర్జాతీయ వ్యవహారాలు సహా మొత్తం 14 అంశాలను ప్రస్తావిస్తూ కేంద్రాన్ని విమర్శించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ 2025లో ఉద్యమించిన రెండు ప్రధాన అంశాలు- ఎంఎన్ఆర్ఈజీఏ , ఎన్నికల రోల్స్ ప్రత్యేక సవరణ విషయాలను గుర్తు చేశారు. %కోట్లాది పేదల జీవనాధారానికి దెబ్బ!దేశంలో పేదల పని చేసే హక్కును, ప్రజల ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం లాక్కుంటోందని ఖర్గే ఆరోపించారు. ఎంఎన్ఆర్ఈజీఏను రద్దు చేసి కొత్త చట్టం తీసుకురావడం ద్వారా కోట్లాది పేదల జీవనాధారాన్ని దెబ్బతీశారని అన్నారు. అలాగే సరైన సన్నాహాలు లేకుండా, బూత్ లెవల్ అధికారులకు శిక్షణ ఇవ్వకుండా చేపట్టిన ఎలక్టోరల్ రోల్స్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వల్ల లక్షలాది మందికి ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని విమర్శించారు. రాష్ట్రాలపై భారంఇటీవల పార్లమెంట్‌లో ఆమోదం పొందిన వికసిత్ భారత్ %-% గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ) చట్టం, 2025పై కూడా ఖర్గే అభ్యంతరం తెలిపారు. ఈ చట్టం ద్వారా ఉపాధి హామీ రోజులు 100 నుంచి 125కి పెంచినప్పటికీ, మహాత్మా గాంధీ పేరు తొలగించడం, కేంద్ర- రాష్ట్రాల మధ్య 60:40 నిధుల భాగస్వామ్యం పెట్టడం రాష్ట్రాలపై భారం పెంచుతుందని కాంగ్రెస్ వాదిస్తోంది. 1 శాతం ప్రజల వద్ద దేశ సంపదలో 40 శాతంఆర్థిక అంశాలపై కూడా ఖర్గే తీవ్రంగా స్పందించారు. రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే చరిత్రలో తొలిసారిగా 91 మార్కును తాకిందని గుర్తు చేశారు. రూపాయిని నిలబెట్టేందుకు ఆర్బీఐ 32 బిలియన్ డాలర్లు విక్రయించినా ప్రయోజనం లేకపోయిందని అన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు మరింత పెరిగాయని, టాప్ 1 శాతం ప్రజల వద్ద దేశ సంపదలో 40 శాతం కేంద్రీకృతమైందని పేర్కొన్నారు. యువ నిరుద్యోగం గరిష్ఠ స్థాయికి చేరిందని, పేపర్ లీక్ మాఫియా ఇంకా కొనసాగుతూనే ఉందని విమర్శించారు. ప్రధాని మోదీ మౌనమెందుకు?అంతర్జాతీయ అంశాలపై కూడా ప్రధాని మోదీపై ఖర్గే పరోక్షంగా వ్యంగ్యాస్త్రాలు వేశారు. భారత్- పాకిస్థాన్ ఉద్రిక్తతల సమయంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం చేశానని పలుమార్లు చెప్పారని, తాజాగా చైనా కూడా అలాంటి ప్రకటనలు చేస్తోందని గుర్తు చేశారు. ఈ విషయాలపై ప్రధాని మోదీ మౌనం పాటిస్తున్నారని విమర్శించారు. మణిపూర్ పరిస్థితి, ద్రవ్యోల్బణం, జీఎస్టీ, దళితులు, గిరిజనులు, మైనారిటీలపై జరుగుతున్న దాడులు, ఢిల్లీతో పాటు ఉత్తర భారతంలో వాయు కాలుష్యం, పర్యావరణ నాశనం వంటి అంశాలను కూడా ఖర్గే తన ఎక్స్ పోస్టులో ప్రస్తావించారు. "2025లో కూడా బీజేపీ దోపిడీ, అవినీతి, చెడు పాలన దేశ ప్రజలపై భారంగా నిలిచాయి"అని వ్యాఖ్యానించారుస్పష్టమైన సంస్కరణల ఫలితం: బీజేపీఅయితే ఖర్గే వ్యాఖ్యలకు బీజేపీ స్పందించింది. భారతీయ జనత పార్టీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి మాట్లాడుతూ, "భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఇది నినాదాలతో కాదు, మోదీ ప్రభుత్వం చేపట్టిన స్పష్టమైన సంస్కరణల ఫలితం. కాంగ్రెస్ పాలనలో విధాన స్థబ్దత ఉంటే, మోదీ ప్రభుత్వం విధాన అమలుతో ఫలితాలు చూపింది" అని ఖర్గే ఆరోపణలను తిప్పికొట్టారు.

# భారీ ఉగ్రకుట్ర భగ్నం. 150 కేజీల అమ్మోనియం నైట్రేట్ స్వాధీనం



**రాజస్థాన్ :** రాజస్థాన్‌లో ఉగ్రవాదులు భారీ ఉగ్రకుట్రకు పన్నాగం పన్నారు. పెద్ద స్థాయిలో బాంబు పేలుళ్లకు ప్లాన్ చేశారు. అయితే, పోలీసులు అప్రమత్తం అవ్వటంతో ఉగ్రకుట్ర భగ్నం అయింది. టోంకోలో ఓ మారుతీ కారులో తరలిస్తున్న 150 కేజీల అమ్మోనియం నైట్రేట్‌ను పోలీసులు సీజ్ చేశారు. నిందితులు ఎంతో తెలివిగా ఎవ్వరికీ అనుమానం రాకుండా ఉండేందుకు యూరియా బస్తాల్లో అమ్మోనియం నైట్రేట్‌ను తరలించడానికి ప్రయత్నించారు అమ్మోనియం నైట్రేట్‌తో పాటు 200 దాకా ఎక్స్‌ప్లోజివ్ బ్యాటరీలు, 1100 మీటర్ల పొడువైన వైర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు అనుమానితులను అరెస్ట్ చేశారు. వారిని సురేంద్ర, సురేంద్ర మోచీగా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# దుర్యోధనుడు, దుశ్శాసనుడు కూడా మీరే




**కోల్‌కతా:** కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను దుశ్శాసనుడితో పోలుస్తూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ విరుచుకుపడింది. దేశ హోం మంత్రిని బెదిరించడం ఏమిటని నిలదీసింది. పశ్చిమబెంగాల్‌కు దుర్యోధనుడు, దుశ్శాసనుడు కూడా మమతా బెనర్జీయేనని అభివర్ణించింది. ఎన్నికల సన్నాహకాలను సమీక్షించేందుకు మూడు రోజుల పర్యటనకు వచ్చిన కేంద్ర హోం మంత్రిని టీఎంసీ బాస్ బెదిరించారని బీజేపీ ప్రతినిధి సంబిత్ పాత్ర తప్పుపట్టారు. తాము తలుచుకుని ఉంటే మమతా బెనర్జీని ప్రెస్ కానారెన్స్ నిర్వహించిన చోటు నుంచి బయటకు అడుగు పెట్టకుండా చేసేవాళ్లమని అన్నారు. 'ఆ పని చేయకపోవడం మీ అద ృష్టం' అని మమతను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మీరు బెదిరించినది అమిత్‌షాను కాదని, ఇండియాను బెదిరించారని అన్నారు. వరుసగా మూడు కీలక ఎన్నికలను త ృణమూల్‌కు అప్పగించి ఓటమిపాలైనా ఈసారి మాత్రం బీజేపీ మూడింట రెండు వంతుల మెజారిటీతో బెంగాల్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని సంబిత్ పాత్ర ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ రాజు బిస్తా మాట్లాడుతూ, హోం మంత్రి అమిత్‌షాపై మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం గౌరవం లేకుండా ఉన్నాయని, ఒక ముఖ్యమంత్రి ఈ తరహాలో మాట్లాడటం సరికాదని అన్నారు. బీజేపీ కూడా ఇదే తరహా మాటలు మాట్లాడగలదని, కానీ అది తమ సిద్ధాంతం కాదని పేర్కొన్నారు. కాగా, మమతా బెనర్జీ వ్యాఖ్యలపై అమిత్‌షా ఇంతవరకూ స్పందించలేదు. అమిత్‌షా వర్సెస్ మమతబంగ్లా సరిహద్దుల నుంచి దేశంలోనికి అక్రమ చొరబాట్లకు మమతా బెనర్జీనే కారణమంటూ అమిత్‌షా మంగళవారంనాడు తప్పుపట్టారు. చొరబాట్లదార్లను తమ ఓటు బ్యాంకుగా ఆమె మార్చుకున్నారని ఆరోపించారు. సరిహద్దు ఫెన్సింగ్‌కు భూములు అడుగుతూ తాము ఏడు లేఖలు రాసినా సీఎం స్పందించలేదన్నారు. టీఎంసీ పాలనలో హింస, అవినీతి రాజ్యమేలాయని ఆరోపించారు. చొరబాట్ల సమస్య కేవలం రాష్ట్ర సమస్య కాదని, జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని అన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలపై మమత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 'బెంగాల్‌కు ఒక దుశ్శాసనుడు వచ్చారు. ఎన్నికలు దగ్గరపడే కొద్దీ దుశ్శాసన, దుర్యోధనులు కనిపించడం మొదలవుతుంది. సమాచార సేకరణ కోసం దుశ్శాసనుడు వచ్చారు. పెన్సింగ్ కోసం మమతా బెనర్జీ భూములివ్వలేదని ఇవాళ వాళ్లు చెబుతున్నారు. నేను భూములు ఇవ్వకపోతే ఏమి జరిగి ఉండేది? పేట్రాపోల్‌లో భూములు ఇచ్చింది ఎవరు? ఆండాల్‌లో భూములు ఎవరిచ్చారు?' అని మమతాబెనర్జీ ప్రశ్నించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ఎస్ఐఆర్ పేరుతో ప్రజలను వేధింపులకు గురిచేస్తున్నారని బీజేపీని తప్పుపట్టారు.

# సొరంగంలో రెండు లోకో రైళ్లు ఢీ- 88 మంది కార్మికులకు గాయాలు



**ఉత్తరాఖండ్ :** కార్మికులను తీసుకెళ్తున్న రెండు లోకో రైళ్లు సొరంగం లోపల ఢీకొన్న ఘటన ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో జరిగింది. నిర్మాణంలో ఉన్న విష్ణుగఢ్- పిపాల్‌కోటి జలవిద్యుత్ ప్రాజెక్టు లోపల జరిగిన ఆ ప్రమాదంలో 88 మంది కార్మికులు గాయపడ్డారు. దీంతో సమాచారం అందుకున్న అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. స్థానిక ఆస్పత్రులకు తరలించి చికిత్స ఇప్పించారు. అధికారులు సమచారం ప్రకారం, జిల్లాలోని పిపాల్‌కోటిలో జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. అందులో టన్నెల్ బోరింగ్ మెషిన్ సైట్‌లో మంగళవారం రాత్రి షిఫ్ట్ మార్పు సమయంలో అనుకోని ఘటన జరిగింది. కార్మికులను తీసుకెళ్తున్న రెండు లోకో రైళ్లు సొరంగం లోపల ఢీకొనడంతో పెద్ద సంఖ్యలో కార్మికులు గాయపడ్డారు. ప్రమాదం జరిగినప్పుడు సొరంగంలో 109 మంది కార్మికులు ఉన్నారు. గాయపడిన కార్మికులు గోపేశ్వర్, పిపాల్‌కోటిలోని జిల్లా ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదం తర్వాత ఘటనా స్థలంలో గందరగోళం నెలకొంది. ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, స్థానిక పరిపాలన సహాయంతో, గాయపడిన కార్మికులను అంబులెన్స్ ద్వారా గోపేశ్వర్‌లోని జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చారు, అక్కడ వారు చికిత్స పొందుతున్నారు. సమాచారం అందిన వెంటనే సహాయ, రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సొరంగం లోపల చిక్కుకున్న కార్మికులను రక్షించడానికి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయిఆస్పత్రుల్లో కార్మికులు మంచి చికిత్స అందించాలని వైద్యులకు ఆదేశంఅ
ఆ తర్వాత జిల్లా మేజిస్ట్రేట్ గౌరవ్ కుమార్, పోలీసు సూపరింటెండెంట్ సుర్జీత్ సింగ్ పన్వర్ గోపేశ్వర్ జిల్లా ఆసుపత్రికి చేరుకున్నారు. వారు గాయపడిన వారి పరిస్థితి గురించి ఆరా తీసి, సాధ్యమైనంత ఉత్తమమైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు."అందుకున్న సమాచారం ప్రకారం సుమారు 100 మందిలో 88 మంది గాయపడ్డారు. వీరిలో 70 మంది గాయపడిన గోపేశ్వర్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందారు. 66 మంది చికిత్స తర్వాత డిశ్చార్జ్ అయ్యారు. విరిగిన నలుగురు కార్మికులు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పిపాల్?కోటిలోని వివేకానంద ఆసుపత్రిలో 18 మంది గాయపడ్డారు. చికిత్స తర్వాత వారు కూడా డిశ్చార్జ్ అయ్యారు. గాయపడిన వారి పరిస్థితి బాగానే ఉంది. 21 మంది పూర్తిగా సురక్షితంగా ఉన్నారు"

# అతడిని నేను చంపలేదు వీడియో విడుదల చేసిన హాదీ హత్యకేసు నిందితుడు



**బంగ్లాదేశ్ :** డిసెంబర్ 12వ తేదీన హాదీపై దాడి జరిగిన తర్వాత ఫైసల్, ఆలంగీర్ షేక్ వంటి నిందితులు దేశం దాటి మేఘాలయ గుండా భారత్‌లోకి ప్రవేశించి అక్కడే తలదాచుకుంటున్నారంటూ ఢాకా పోలీసులు ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను తాజాగా ఓ వీడియో విడుదల చేసి ఫైసల్ ఖండించాడు. భారతదేశ వ్యతిరేకి, బంగ్లాదేశ్ విద్యార్థి నేత ఒస్మాన్ హాదీ హత్య కేసు ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చకు దారితీస్తోంది. హాదీ హత్యకేసు నిందితుడు ప్రస్తుతం భారత్‌లోనే తలదాచుకుంటున్నాడని బంగ్లా నేతలు, పోలీసులు ఆరోపిస్తున్నారు. అయితే అవన్నీ అవాస్తవాలని హాదీ హత్యకేసు నిందితుడు ఫైసల్ కరీమ్ మసూద్ తేల్చి చెప్పాడు. తాజాగా ఫైసల్ ఓ వీడియోను విడుదల చేసి తాను దుబాయ్‌లో ఉన్నట్టు పేర్కొన్నాడు'హాదీతో నాకు కేవలం వ్యాపార సంబంధాలు మాత్రమే ఉన్నాయి. ప్రభుత్వ కాంట్రాక్టుల కోసమే నేను అతడికి రాజకీయ విరాళాలు ఇచ్చాను. అతడిని చంపాల్సిన అవసరం నాకు లేదు. ఈ కేసులో నన్ను ఇరికించాలని చూస్తున్నారు. అందుకే ప్రాణభయంతో దుబాయ్‌కు పారిపోయి వచ్చా. ఈ హత్య వెనుక జమాతే ఇస్లామీ పార్టీకి చెందిన విద్యార్థి విభాగం హస్తం ఉంది%-% అని ఫైసల్ కరీమ్ తేల్చి చెప్పాడు డిసెంబర్ 12వ తేదీన హాదీపై దాడి జరిగిన తర్వాత ఫైసల్, ఆలంగీర్ షేక్ వంటి నిందితులు దేశం దాటి పారిపోయారని బంగ్లా పోలీసులు గుర్తించారు . మేఘాలయ గుండా భారత్‌లోకి ప్రవేశించి అక్కడే తలదాచుకుంటున్నారంటూ ఢాకా పోలీసులు ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను భారత భద్రతా దళాలు, మేఘాలయ పోలీసులు తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయ సరిహద్దు దాటి ఎవరూ భారత్‌లోకి రాలేదని, బంగ్లాదేశ్ పోలీసులు ప్రజలను తప్పుదారి పట్టించేందుకే నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.

# రూ.5 కోట్లకుపైగా డబ్బు, రూ.8.8 కోట్ల విలువైన బంగారం, వజ్రాలు.

**న్యూఢిల్లీ:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు ఒక ఇంటిపై రైడ్ చేశారు. కుప్పలుగా ఉన్న కోట్లాది డబ్బు, సూట్‌కేస్ నిండా ఉన్న కోట్ల విలువైన బంగారం, వజ్రాలు చూసి షాకయ్యారు. వీటితో పాటు బ్యాగు నిండా ఉన్న రూ.35 కోట్ల విలువైన ఆస్తి పత్రాలు, బ్యాంకుల చెక్‌బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు. లగ్జరీ కార్లు, ప్రైవేట్ జెట్‌లతో తన సంపన్న జీవనశైలిని సోషల్ మీడియాలో ప్రదర్శించే రావు ఇంద్రజీత్ సింగ్ యాదవ్‌పై ఈడీ, హర్యానా పోలీసులు నిఘా పెట్టారు. ఆయన అక్రమాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఢిల్లీ, గురుగ్రామ్, రోహ్‌తక్‌లోని పలు ప్రాంతాల్లో సోదా చేస్తున్నారు. కాగా, రావు ఇంద్రజీత్ యాదవ్ సహచరుడైన అమన్ కుమార్‌కు చెందిన ఢిల్లీలోని సర్వప్రియ విహార్‌లో ఉన్న ఇంటిపై ఈడీ అధికారులు రైడ్ చేశారు. బెడ్ కింద కుప్పలుగా ఉన్న డబ్బు, నగలు చూసి షాక్ అయ్యారు. బ్యాంకు అధికారులను రప్పించారు. కౌంటింగ్ మెషిన్లతో ఆ డబ్బును లెక్కించగా రూ.5 కోట్లుగా తేలింది.

గురువారం, జనవరి 01, 2026
TGTEL/25/A3750 ...నిజమే...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# మటన్, చికెన్ తిన్న తర్వాత వీటిని తీసుకుంటున్నారా? జాగ్రత్త!



చాలామంది ఎక్కువగా నాన్‌వెజ్ ను ఇష్టపడుతూ ఉంటారు. తరచూ మటన్, చికెన్ తింటూ ఉంటారు. చాలా మందికి ముక్క లేనిదే ముద్ద దిగదు. రకరకాల వంటకాలను చేసి నాన్ వెజ్ ను ఇష్టంగా తినేవారు మాంసాహారం తిన్న తర్వాత కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

**మాంసాహారం తిన్నాక ఏ ఆహారాలను అసలు తీసుకోకూడదు?** మటన్, చికెన్ తిన్న తర్వాత ఎటువంటి ఆహారాలను అసలు తీసుకోకూడదు ? తీసుకుంటే ఎటువంటి సమస్యలు వస్తాయి? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చికెన్ లేదా మటన్ తిన్న తర్వాత పొరపాటున కూడా తేనెను తీసుకోకూడదు. మటన్, చికెన్ శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది. ఇదే సమయంలో తేనె కూడా ఉష్ణోగ్రతను మరింత పెంచుతుంది. దీని కారణంగా చర్మ సమస్యలు, రక్తపోటు పెంగడం వంటి సమస్యలు వస్తాయి. అందువల్ల తేనెను అవాయిడ్ చేయండి.

**టీ తాగడం :** చాలామంది నాన్ వెజ్ ఆహారం తిన్న తర్వాత టీ తాగుతారు. మటన్ తిన్న వెంటనే టీ తాగడం ఆరోగ్యానికి చాలా హాని చేస్తుంది. టీలో టానిన్స్ అనే పదార్థం మాంసాహారంలోని ప్రోటీన్ లతో కలిసి జీవక్రియను అడ్డుకుంటుంది. దీంతో అజీర్ణం, గుండెల్లో మంట, ఎసిడిటీ వంటి సమస్యలు వస్తాయి. కనుక నాన్ వెజ్ ఆహారం తిన్న తర్వాత టీ కి దూరంగా ఉండాలి.

**పాలు తాగడం :** చాలామంది నాన్ వెజ్ తిన్న తర్వాత తెలియక పాలు తాగుతారు. అయితే నాన్ వెజ్ తిన్న తర్వాత పాలు తాగడం మంచిది కాదు. ఈ రెండు భిన్న లక్షణాలు జీర్ణక్రియలో ఇబ్బందులు కలిగించే అవకాశం ఉంటుంది. నాన్ వెజ్ తిన్న తర్వాత పాలు తాగడం వల్ల కొంతమంది గ్యాస్ట్రిక్ సమస్యలను ఎదుర్కొంటారు.

**నాన్ వెజ్ తిన్నాక ఆహారాల విషయంలో జాగ్రత్త :** అందుకే పొరపాటున కూడా నాన్వెజ్ తిన్న తర్వాత తీసుకునే ఆహార పదార్థాలు ఎంపిక విషయంలో నిర్లక్ష్యం వహించకూడదు ఒకవేళ నిర్లక్ష్యంగా ఏది పడితే అది తింటే ఏది పడితే అది తాగితే కచ్చితంగా అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

# ఏ బ్లడ్ గ్రూప్ వారికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఎక్కువ?



బ్రెయిన్ స్ట్రోక్, దీనినే మెదడు పోటు అని కూడా అంటారు, ఇది మెదడుకు రక్తం సరఫరా చేసే నాళాలలో ఆటంకం ఏర్పడినప్పుడు సంభవిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా మరణాలకు , వైకల్యాలకు ఇది ఒక ప్రధాన కారణం. బ్రెయిన్ స్ట్రోక్ రావడానికి అనేక కారణాలు ఉన్నాయి, అందులో అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, ధూమపానం, ఊబకాయం వంటివి ముఖ్యమైనవి. అయితే, ఇటీవల జరిగిన పరిశోధనల్లో, ఒక వ్యక్తి యొక్క బ్లడ్ గ్రూప్ కూడా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదాన్ని ప్రభావితం చేస్తుందని కనుగొన్నారు.

**పరిశోధనలు ఏం చెబుతున్నాయి?:** అమెరికన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ జర్నల్ అయిన 'న్యూరాలజీ'లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, A బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి 60 సంవత్సరాల కంటే ముందే బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తేలింది. ఈ అధ్యయనంలో, ప్రపంచవ్యాప్తంగా 17,000 మంది స్ట్రోక్ రోగులు , 6,00,000 మంది ఆరోగ్యకరమైన వ్యక్తుల డేటాను విశ్లేషించారు. ఈ విశ్లేషణలో, A' బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి ఇతరులతో పోలిస్తే 16% ఎక్కువ ప్రమాదం ఉందని కనుగొన్నారు. అదే సమయంలో, O' బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి స్ట్రోక్ వచ్చే ప్రమాదం తక్కువగా ఉందని గుర్తించారు.

**ఎందుకు 'ఏ' బ్లడ్ గ్రూప్‌కు ఎక్కువ ప్రమాదం?:** »A' బ్లడ్ గ్రూప్ ఉన్నవారిలో రక్తం గడ్డకట్టే అవకాశం ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు భావిస్తున్నారు. రక్తం గడ్డకట్టడం అనేది స్ట్రోక్‌కు దారితీసే ప్రధాన కారణాలలో ఒకటి. అయితే, దీనికి ఖచ్చితమైన కారణాలు ఇంకా పూర్తిగా అర్థం కాలేదు. మరిన్ని పరిశోధనలు జరగాల్సి ఉంది. అయితే ఇతర అంశాలు కూడా పరిగణలోకి తీసుకుంటే 60 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిలో ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. పురుషులతో పోలిస్తే మహిళల్లో ఈ ప్రభావం కొంచెం ఎక్కువగా ఉండవచ్చు. అధిక రక్తపోటు, మధుమేహం వంటి ఇతర ప్రమాద కారకాలు ఉన్నవారిలో బ్లడ్ గ్రూప్ ప్రభావం మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. »A' బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం కొంచెం ఎక్కు వగా ఉన్నప్పటికీ, ఇది ఒక చిన్న ప్రమాద కారకం మాత్రమే అని గుర్తుంచుకోవాలి. బ్లడ్ గ్రూప్ ఏమైనప్పటికీ, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం, రక్తపోటు , కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం, ధూమపానం మానేయడం , క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా స్ట్రోక్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు.

# అధిక బరువు తగ్గాలని చూస్తున్నారా..?

## అయితే ఈ పండ్లను మీ డైట్‌లో చేర్చుకోండి..!



అధిక బరువును తగ్గించుకునేందుకు చాలా మంది అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. సరైన సమయానికి ఆహారం తినడం, వ్యాయామం చేయడం, వేళకు నిద్రపోవడం, సరైన డైట్‌ను పాటించడం వంటివి చేస్తుంటారు. అయితే బరువును తగ్గించడంలో మనం తినే ఆహారం ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా మనం తినే ఆహారంలో భాగంగా పలు రకాల పండ్లను తీసుకోవాల్సి ఉంటుంది. ఇవి పోషకాలను అందించడమే కాదు మన శరీరానికి శక్తి వచ్చేలా చేస్తాయి. అలాగే అధిక బరువను తగ్గిస్తాయి. మీరు గనక బరువు తగ్గించుకోవాలనుకునే ప్రణాళికలో ఉంటే కచ్చితంగా ఈ పండ్లను డైట్‌లో చేర్చుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ పండ్ల వల్ల బరువును త్వరగా తగ్గించుకునేందుకు వీలుంటుందని అంటున్నారు.

**యాపిల్, బెర్రీలు..**

యాపిల్ పండ్లు ప్రపంచ వ్యాప్తంగా చాలా మందికి ఫేవరెట్ పండ్లుగా ఉన్నాయి. ఈ పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఫైబర్, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ పండ్లలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా చాలా తక్కువే. అందువల్ల యాపిల్ పండ్లను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. బ్లూ బెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్ బెర్రీలను ఆహారంలో భాగం చేసుకుంటే బరువును త్వరగా తగ్గించుకోవచ్చు. ఈ పండ్లలో యాంటీ ఒబెసిటీ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తింటే శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ బీపీ, కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. శరీరంలోని కొవ్వు కరిగేలా చేస్తాయి.

**నారింజ, పుచ్చకాయలు..**

నారింజ పండ్లలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అధిక బరువును త్వరగా తగ్గించుకోవచ్చు. నారింజ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఇది మెటబాలిజం పెరిగేందుకు దోహదం చేస్తుంది. తరచూ నారింజ పండ్లను తింటుంటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. అధిక బరువు తగ్గుతారు. పుచ్చకాయలు, ఖర్బూజాల్లో నీటి శాతం అధికంగా ఉంటుంది. క్యాలరీలు కూడా వీటిల్లో తక్కువగానే ఉంటాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లను తినడం వల్ల ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో బరువు తగ్గడం సులభతరం అవుతుంది.

**దానిమ్మ, బొప్పాయి..**

దానిమ్మ పండ్లలో పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ సి, జింక్ అధికంగా ఉంటాయి. ఇవి అధిక బరువు తగ్గేందుకు ఎంతో సహాయం చేస్తాయి. దానిమ్మ పండ్లలో ఆంథో సయనిన్స్, టానిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గేందుకు ఉపయోగపడతాయి. దానిమ్మ పండ్లను రోజూ తింటుంటే బరువును తేలిగ్గా తగ్గించుకోవచ్చు. అధిక బరువు తగ్గేందుకు బొప్పాయి పండు కూడా మేలు చేస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం బొప్పాయి పండ్లలో ఉండే పపైన్ అనే ఎంజైమ్ శరీర మెటబాలిజంను పెంచుతుంది. దీంతో మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఫలితంగా శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చూసుకోవచ్చు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఇలా పలు రకాల పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే దీంతో అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు.

# మీకు గుల్కండ్ గురించి తెలుసా..? దీన్ని రోజూ తింటే.. ఎన్నో లాభాలు..!

మనకు ఆరోగ్యాన్ని అందించే ఆహారాలు మన చుట్టూనే ఎన్నో ఉన్నాయి. కానీ అలాంటి ఆహారాల గురించి చాలా మందికి తెలియదు. వాటి గురించి మనం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాంటి ఆహారాల్లో గుల్కండ్ కూడా ఒకటి.ఎ మనకు ఆరోగ్యాన్ని అందించే ఆహారాలు మన చుట్టూనే ఎన్నో ఉన్నాయి. కానీ అలాంటి ఆహారాల గురించి చాలా మందికి తెలియదు. వాటి గురించి మనం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాంటి ఆహారాల్లో గుల్కండ్ కూడా ఒకటి. చాలా మందికి దీని గురించి తెలియదు. కానీ స్వీట్ పాన్ తినేవారికి మాత్రం తెలుస్తుంది. ఎందుకంటే స్వీట్ పాన్‌లో గుల్కండ్‌ను కూడా వేస్తారు. ఇది ఎంతో తియ్యగా, అద్భుతమైన రుచిని కలిగి ఉంటుంది. వాస్తవానికి మనకు గుల్కండ్ నేరుగా తినేందుకు కూడా లభిస్తుంది. కానీ దీని గురించి చాలా మందికి తెలియకపోవడం వల్ల దీన్ని ఎవరూ తినడం లేదు. ఇది చాలా అద్భుతమైన ఆహారమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**వేడి తగ్గుతుంది..**

గులాబీ పువ్వుల రెక్కలతో గుల్కండ్‌ను తయారు చేస్తారు. దీనికి శరీరాన్ని చల్లబరిచే గుణం ఉంటుంది. కనుక దీన్ని వేసవిలో ఎక్కువగా తింటుంటారు. ఇక చాలా చోట్ల లస్సీ, ఫాలూదా వంటి పానీయాల తయారీలోనూ కొందరు గుల్కండ్‌ను వాడుతుంటారు. ఈ క్రమంలోనే గుల్కండ్‌ను తింటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. గుల్కండ్‌ను కేవలం ఒక టీస్పూన్ మోతాదులోనే తినాల్సి ఉంటుంది. దీనికి శరీరాన్ని చల్లబరిచే గుణం ఉంటుంది. కనుక ఎండలో తిరిగి వచ్చిన వారు వేడి చేయకూడదు అనుకుంటే ఒక టీస్పూన్ గుల్కండ్‌ను తినాలి. వేసవి తాపం నుంచి తట్టుకునేందుకు,వేడిని తగ్గించుకునేందుకు కూడా దీన్ని తినవచ్చు. ఇది ఎంతో రుచిగా ఉంటుంది.

**జీర్ణ వ్యవస్థకు..**

గుల్కండ్ లో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్ వల్ల కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. గుల్కండ్‌ను తింటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా శరీరం పోరాడుతుంది. మన జీర్ణ వ్యవస్థకు గుల్కండ్ ఎంతో మేలు చేస్తుంది. ఇది ప్రోబయోటిక్ ఆహారాల జాబితా కిందకు వస్తుంది. అందువల్ల దీన్ని తింటే జీర్ణక్రియ మెరుగు పడడంతోపాటు జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. దీంతో అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం నుంచి ఉపశమనం పొందవచ్చు. జీర్ణాశయం, పేగులు ఆరోగ్యంగా ఉంటాయి.

# దంతాలు పసుపు రంగులోకి మారాయా?

## ఇలా చేస్తే ముత్యాల్లా మెరిసిపోవడం పక్కా!



మన దంతాలు ప్రకృతి సమయంలో తెల్లగా ఉండేలా రూపొందబడ్డాయి. అయితే, క్రమంగా ఆహారపు అలవాట్లు, జీవనశైలి, మరియు కొన్ని ఆరోగ్య సమస్యల వల్ల పసుపు లేదా బూడిద రంగు మరకలు ఏర్పడతాయి. ముఖ్యంగా, కాఫీ, టీ, పొగ త్రాగడం, మరియు ఖనిజలవణాల అధిక ప్రమాణం గల నీటిని సేవించడం వల్ల ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. ముత్యాల్లా మెరిసే తెల్లటి దంతాలు.. క్రమేనా పసుపు రంగులోకి మారడం ఆందోళన కలిగిస్తుంది. ఇతరులతో మాట్లాడేటప్పుడు ఇబ్బందికరంగా ఉంటుంది. అయితే, ఇంట్లోనే కొంత శ్రద్ధ వహించడం ద్వారా మన దంతాలను తిరిగి తెల్లబడేలా చేసుకోవచ్చు.

**1. బేకింగ్ సోడా -** నిమ్మరసం బేకింగ్ సోడా (Baking Soda ) ఒక సహజమైన శుభ్రపరిచే పదార్థం. ఇది దంతాలపై ఏర్పడిన మరకలను తొలగించడంలో సహాయపడుతుంది. కొద్దిగా బేకింగ్ సోడాలో కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి పేస్ట్ తయారు చేసుకోండి. దాన్ని బ్రష్ సహాయంతో దంతాలకు అప్లై చేసి 1-2 నిమిషాల పాటు మర్దన చేయండి. ఆపై గోరువెచ్చని నీటితో కళ్లుక్కోండి. వారానికి 2 సార్లు మాత్రమే ఈ పద్ధతిని పాటించాలి, ఎందుకంటే ఎక్కువగా చేస్తే దంతాల ఎమల్షన్ నష్టం చెందే ప్రమాదం ఉంది.

**2. కొబ్బరి నూనెతో కూలింగ్ (Oil Pulling) :** కొబ్బరి నూనె దంతాలను శుభ్రపరచడంతో పాటు బ్యాక్టీరియాను తొలగించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను నోటిలో తీసుకుని 10-15 నిమిషాల పాటు తిప్పాలి. ఆ తర్వాత ఉమ్మి వేసి, గోరువెచ్చని నీటితో నోటిని శుభ్రం చేసుకోవాలి. ఇది ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో చేస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయి.

**3. ఆపిల్ సిడర్ వెనిగర్ :** ఆపిల్ సిడర్ వెనిగర్ (Apple Cider Vinegar) లో సహజమైన యాసిడ్‌లు ఉండటంతో, ఇది దంతాలపై ఉన్న మరకలను క్రమంగా తొలగించడంలో సహాయపడుతుంది. ఒక గ్లాసు నీటిలో 1 స్పూన్ ఆపిల్ సిడర్ వెనిగర్ కలిపి, దాంతో గార్గిల్ చేయాలి. వారానికి 2-3 సార్లు మాత్రమే ఉపయోగించాలి, ఎందుకంటే ఎక్కువగా చేస్తే దంతాల పల్లాలను ప్రభావితం చేయవచ్చు. ఆహారం తిన్న వెంటనే, ముఖ్యంగా టీ లేదా కాఫీ తీసుకున్న తర్వాత గోరువెచ్చని నీటితో పుక్కిలించడం వల్ల మరకలు ఏర్పడే అవకాశం తగ్గుతుంది

**4. స్ట్రాబెర్రీ - బేకింగ్ సోడా మిశ్రమం :** స్ట్రాబెర్రీలోని మాలిక్ యాసిడ్ (Malic Acid) దంతాలపై ఏర్పడిన మరకలను తొలగించడంలో సహాయపడుతుంది. రెండు స్ట్రాబెర్రీలను మెత్తగా మెదపి, అందులో అర టీస్పూన్ బేకింగ్ సోడా కలిపి పేస్ట్ తయారు చేయాలి. ఈ మిశ్రమాన్ని బ్రష్‌తో దంతాలకు అప్లై చేసి, 2-3 నిమిషాలు మర్దన చేయాలి. వారానికి ఒకసారి మాత్రమే ఈ విధానాన్ని ఉపయోగించాలి.

**5. తేనె - కర్పూరం :** తేనెకు సహజమైన యాంటీబాక్టీరియల్ గుణాలు ఉన్నాయి, ఇది దంతాలను ఆరోగ్యంగా ఉండేలా చేయడంలో సహాయపడుతుంది. తేనెలో చిటికెడు కర్పూరం కలిపి దంతాలకు అప్లై చేసి 2 నిమిషాల తర్వాత కడుక్కోవాలి. ఇది దంతాలపై ఏర్పడే బ్యాక్టీరియాను తగ్గించడంలో సహాయపడుతుంది.అంతే కాకుండా ఉదయం లేవగానే మరియు రాత్రి పడుకునే ముందు తప్పనిసరిగా బ్రష్ చేయాలి. ఫ్లోరైడ్ ఉన్న మంచి టూత్‌పేస్ట్ ఉపయోగించాలి. బ్రష్ చేయడం తర్వాత మౌత్ వాష్ ఉపయోగించడం మరింత మంచిది. దంతాలపై పసుపు మరకలు తొలగించడానికి ఇంట్లోనే కొన్ని సులభమైన, సహజమైన మార్గాలు అనుసరించడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చు. అయితే, దీర్ఘకాలిక మరకలు, లేదా తీవ్రమైన సమస్యలు ఉంటే, నిపుణులైన డెంటిస్ట్‌ను సంప్రదించడం మంచిది.

# వెల్లుల్లి పొట్టును పడేయకండి.. దాంతో కలిగే లాభాలు తెలిస్తే ఇకపై పడేయరు..!



వెల్లుల్లిని మనం తరచూ అనేక వంటకాల్లో ఉపయోగిస్తుంటాం. దీని వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లిని తింటే నోరంతా దుర్వాసన వస్తుందనే కారణంతో కొందరు దీన్ని దూరం పెడతారు.వెల్లుల్లిని మనం తరచూ అనేక వంటకాల్లో ఉపయోగిస్తుంటాం. దీని వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లిని తింటే నోరంతా దుర్వాసన వస్తుందనే కారణంతో కొందరు దీన్ని దూరం పెడతారు. కానీ వెల్లుల్లి మనకు అందించే ఆరోగ్య ప్రయోజనాలు బోలెడు. వెల్లుల్లిని రోజూ పచ్చిగా తింటే మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది. వెల్లుల్లిని తినడం వల్ల షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులో ఉంటాయి. బీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇంకా ఎన్నో లాభాలు ఉంటాయి. అయితే కేవలం వెల్లుల్లి మాత్రమే కాదు, దాని పొట్టు కూడా మనకు ఎంతో మేలు చేస్తుంది. దీంతో పలు అనారోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చు. వెల్లుల్లి పొట్టు మనకు ఏవిధంగా ఉపయోగపడుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**చర్మ సంరక్షణకు..**

చర్మ సమస్యలతో బాధపడుతున్న వారికి వెల్లుల్లి పొట్టు చక్కని ఔషధంలా పనిచేస్తుంది. వెల్లుల్లి పొట్టును నీళ్లతో కలిపి పేస్ట్‌లా చేసి దాన్ని రాస్తుంటే చర్మంపై ఉండే వాపులు, దురదలు తగ్గుతాయి. అలాగే గాయాలు, పుండ్లు కూడా త్వరగా మానుతాయి. వెల్లుల్లి పొట్టులో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి చర్మాన్ని సంరక్షిస్తాయి. చర్మ సమస్యలు తగ్గేలా చేస్తాయి. వెల్లుల్లి పొట్టును నేరుగా తినాల్సిన పనిలేదు .ఈ పొట్టును మీరు వండే సూప్‌లు లేదా కూరల్లో వేస్తే చాలు, వాటి ల్లో ఉండే సారం కూరల్లోకి దిగుతుంది. సూప్‌ల తయారీలో కూడా వెల్లుల్లి పొట్టును వేయవచ్చు. దీని వల్ల ఆ పొట్టులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు సూప్‌లో కలుస్తాయి. దీంతో వెల్లుల్లి పొట్టులో ఉండే పోషకాలు మన శరీరానికి అందుతాయి.

**హార్ట్ ఎటాక్ రాదు..**

వెల్లుల్లి పొట్టును నీటిలో వేసి మరిగించి దాంతో డికాషన్ తయారు చేయవచ్చు. ఈ డికాషన్‌ను రాత్రి నిద్రకు ముందు తాగాలి. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభించి నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. వెల్లుల్లి పొట్టులో విటమిన్లు ఎ, సి, ఇ అధికంగా ఉంటాయి. అలాగే ఈ పొట్టులో ఫ్లేవనాయిడ్స్, క్వర్సెటిన్ అనే సమ్మేళనాలు కూడా అధికంగానే ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో రక్త నాళాలలో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా హార్ట్‌ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. రాత్రి పూట చాలా మందికి నిద్రలో ఉండగా కాలి పిక్కలు, కండరాలు పట్టుకుపోతుంటాయి. ఈ సమస్య నుంచి బయట పడేందుకు వెల్లుల్లి పొట్టు ఎంతగానో పనిచేస్తుంది. వెల్లుల్లి పొట్టు వేసి మరిగించిన నీళ్లను రాత్రి నిద్రకు ముందు తాగుతుండాలి. దీంతో ఈ సమస్య నుంచి విముక్తి పొందవచ్చు.

**ఇమ్యూనిటీ పవర్‌కు..**

గుండె ఆరోగ్యానికి కూడా వెల్లుల్లి పొట్టు ఎంతో మేలు చేస్తుంది. వెల్లుల్లి పొట్టులో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి బీపీని క్రమబద్ధీకరిస్తాయి. దీంతో రక్త సరఫరా నియంత్రణలో ఉంటుంది. గుండె జబ్బులు రాకుండా రక్షించుకోవచ్చు. వెల్లుల్లి పొట్టులో సల్ఫర్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీని వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. శరీరం రోగాలు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. వెల్లుల్లి పొట్టును నేరుగా తినలేని వారు దాన్ని పొడిగా చేసి అన్నంలో మొదటి ముద్దలోనూ కలిపి తినవచ్చు. ఇలా వెల్లుల్లి పొట్టును తీసుకుంటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ధనియాల నీటితో బరువుకు చెక్... ఆరోగ్య అద్భుతాలు ఎన్నో!



మన ఆరోగ్యానికి దోహదం చేసే ఎన్నో దినుసులు మన ఇంట్లోనే ఉంటాయి. అయితే వాటిని ఎలా ఉపయోగించాలి? అనేది ప్రతి ఒక్కరు తెలుసుకొని ఉంటే మన ఇంట్లో ఉండే దినుసులతోనే మన ఆరోగ్యాన్ని మనం పొందవచ్చు. వంటింట్లో ఉండే అనేక దినుసులు జీలకర్ర, ధనియాలు, మెంతులు ఇలా ప్రతి ఒక్కటి మనకు విశేషమైన ఆరోగ్యాన్ని ఇస్తాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.

**ధనియాల నీటితో ఆరోగ్యం :** ప్రస్తుతం మనం ఈరోజు ధనియాలు మనకు ఆరోగ్యానికి ఏ విధంగా దోహదం చేస్తాయి? ధనియాల నీళ్లతో మనం ఏ విధంగా ఆరోగ్యంగా ఉండవచ్చు ? అనేది తెలుసుకుందాం. రాత్రంతా ధనియాల గింజలను నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగితే బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ధనియాల నీటిలో విటమిన్ ఏ, విటమిన్ ఈ, విటమిన్ సి విటమిన్ కే పుష్కలంగా ఉంటాయి.

**ఆరోగ్య సమస్యలతో పాటు చర్మ సమస్యలకు పరిష్కారం :** ధనియాల నీటిని తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలతో పాటు చర్మసమస్యలు కూడా తగ్గుతాయి. చర్మం ఆరోగ్యంగా కాంతివంతంగా మారుతుంది మన రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది. వైరల్ ఇన్ఫెక్షన్ల బారి నుండి ధనియాల నీరు మనలను కాపాడుతుంది. ధనియాల నీరు ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఇది మన జీర్ణ క్రియను మెరుగుపరుస్తుంది.ప్రతిరోజు ఉదయం ఖాళీ కడుపుతో ధనియాల నీటిని తాగడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు తప్పక వస్తాయి.

**ధనియాల నీటితో డయాబెటిస్ కి చెక్ :** శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను ధనియాల నీరు తగ్గిస్తుంది. ముఖ్యంగా ధనియాల నీరు మన మెటబాలిజంను మెరుగుపరుస్తుంది.ఊబకాయంతో బాధపడే వారిలో బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది. డయాబెటిస్ తో బాధపడేవారు ప్రతి రోజూ ధనియాల నీరు తాగితే డయాబెటిస్ నుంచి రక్షణ కలుగుతుంది. ధనియాల నీటితో జుట్టు బలోపేతం అవుతుంది. చర్మ ఆరోగ్యాన్ని ధనియాల నీరు మెరుగు పరుస్తుంది.

**హైబీపీకి, థైరాయిడ్ కి బెస్ట్ :** నరాలలో పేరుకుపోయిన కొవ్వు అడ్డంకులను తొలగించడంతో పాటు, అధిక రక్తపోటు సమస్యను తగ్గించడానికి ధనియాల నీరు ఉపయోగపడుతుంది. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న ధనియాల నీటిని ప్రతిరోజు ఉదయం క్రమం తప్పకుండా తీసుకుంటే థైరాయిడ్ సమస్యకు కూడా పరిష్కారం లభిస్తుంది. ఎవరైతే క్రమం తప్పకుండా దీనిని చేస్తారో తప్పక ఫలితం ఉంటుంది.

TGTEL/25/A3750 ... నిజమే ...
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

# రోహిత్, కోహ్లీ ఫ్యాన్స్‌కు షాకింగ్ న్యూస్




దేశవాళీ క్రికెట్ అభిమానులకు ఒక నిరాశ కలిగించే వార్త. విజయ్ హజారే ట్రోఫీ 2025లో తమ తమ రాష్ట్ర జట్ల తరపున ఆడుతున్న టీమిండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ 4వ రౌండ్ మ్యాచ్‌లకు దూరం కానున్నారు. ఢిల్లీ తరపున కోహ్లీ, ముంబై తరపున రోహిత్ ఈ టోర్నీలో సందడి చేసినప్పటికీ, ఇప్పుడు వారు మైదానంలో కనిపించకపోవడానికి గల కారణాలను ఓసారి చూద్దాం..స్టార్ల సందడితో వెలిగిపోయిన విజయ్ హజారే.చాలా కాలం తర్వాత విరాట్ కోహ్లీ (ఢిల్లీ), రోహిత్ శర్మ (ముంబై) దేశవాళీ వన్డే టోర్నీ అయిన విజయ్ హజారే ట్రోఫీలో బరిలోకి దిగి అందరినీ ఆశ్చర్యపరిచారు. విరాట్ కోహ్లీ వరుసగా రెండు ఇన్నింగ్స్‌లలో అద్భుతమైన ఫామ్‌ను కనబరిచి 131, 77 పరుగులు చేయగా, రోహిత్ శర్మ కూడా తనదైన శైలిలో మెరుపులు మెరిపించారు. వీరిద్దరి రాకతో స్టేడియాలు అభిమానులతో నిండిపోయాయి. 4వ రౌండ్‌కు ఎందుకు దూరం? నేడు జరగనున్న 4వ రౌండ్ మ్యాచ్‌ల్లో విరాట్, రోహిత్ ఆడటం లేదు. దీనికి ప్రధానంగా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణమని తెలుస్తోంది.న్యూజిలాండ్ సిరీస్ సన్నాహాలు జనవరి 11, 2026 నుంచి న్యూజిలాండ్‌తో కీలకమైన మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ అంతర్జాతీయ మ్యాచ్‌ల కోసం సిద్ధమవ్వడానికి, తగినంత విశ్రాంతి తీసుకోవడానికి వారు ఈ నిర్ణయం తీసుకున్నారు. సుదీర్ఘ అంతర్జాతీయ షెడ్యూల్ తర్వాత దేశవాళీ క్రికెట్ ఆడిన వీరు, న్యూజిలాండ్ సిరీస్ ప్రారంభానికి ముందు తమ కుటుంబాలతో గడపడానికి, శారీరక దృఢత్వంపై దృష్టి సారించడానికి కొద్దిరోజుల విరామం తీసుకున్నట్లు బీసీసీఐ వర్గాల సమాచారం.సీనియర్ ఆటగాళ్లు ఐపీఎల్, ఐసీసీ ఈవెంట్లకు ముందు గాయాల బారిన పడకుండా చూడటం బీసీసీఐకి అత్యంత ముఖ్యం. అందుకే, ఇప్పటికే ఫామ్‌లోకి వచ్చిన రోహిత్, కోహ్లీలు దేశవాళీ టోర్నీలో అన్ని మ్యాచ్‌లు ఆడాల్సిన అవసరం లేదని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. అయితే, నాకౌట్ మ్యాచ్‌ల సమయానికి వారు తిరిగి జట్టుతో చేరే అవకాశం లేకపోలేదు. ఢిల్లీ, ముంబై జట్లు ప్రస్తుతం గ్రూప్ టేబుల్‌లో మంచి స్థానాల్లోనే ఉన్నాయి. కోహ్లీ స్థానంలో ఢిల్లీకి రిషబ్ పంత్ నాయకత్వం వహిస్తుండగా, రోహిత్ గైర్హాజరీలో ముంబై బ్యాటింగ్ భారాన్ని సర్ఫరాజ్ ఖాన్, అంగ్రిష్ రఘువంశీ వంటి యువ ఆటగాళ్లు మోయనున్నారు.

# ఈ 3 రకాల బ్యాంకు అకౌంట్లు జనవరి 1 నుంచి క్లోజ్




భారతీయ రిజర్వ్ బ్యాంక్ బ్యాంకింగ్ నిబంధనలలో ఒక పెద్ద మార్పు చేసింది. ఇది సామాన్యుల జేబులు, పొదుపులను ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తుంది. జనవరి 1 నుండి అమల్లోకి వచ్చే కొత్త నిబంధనల ప్రకారం, మీ బ్యాంక్ ఖాతాను ఎక్కువ కాలం ఉపయోగించకపోతే దానిని మూసివేయవచ్చు. మోసాన్ని నిరోధించడానికి, బ్యాంకింగ్ వ్యవస్థను మెరుగుపర్చేందుకు ఆర్బీఐ 3 నిర్దిష్ట రకాల ఖాతాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. నిలిచిపోయే ఖాతాలలో నిష్క్రియాత్మకం, డోర్మ్యాట్, జీరో బ్యాలెన్స్.జనవరి 1 నుంచి అమల్లోకి కొత్త నిబంధనలు:చాలా కాలంగా పనిచేయని ఖాతాలను గుర్తించాలని ఆర్‌బిఐ అన్ని బ్యాంకులను ఆదేశించింది. బ్యాంకింగ్ వ్యవస్థ నుండి 'అనవసరమైన' ఖాతాలను తొలగించడం, సైబర్ మోసా ల ప్రమాదాన్ని తగ్గించడం ఈ కొత్త నిబంధనల ప్రధాన లక్ష్యం. మీరు మీ ఖాతాలో చాలా కాలంగా టువంటి లావాదేవీలు చేయకపోతే జనవరి 1 నుండి మీ ఖాతా ప్రమాదంలో పడవచ్చు.హైదరాబాద్‌లో ఎంతంటే..ఏ 3 రకాల ఖాతాలు మూసివేస్తారు?రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం, ఈ కింది మూడు రకాల ఖాతాలపై చర్యలు తీసుకుంటారు.ఈ బైక్‌కు ఫుల్ ట్యాంక్ చేస్తే 800 కి.మీ..ఉత్తమమైన 5 బైక్‌లు ఇవేయాక్టివ్‌గా లేని అకౌంట్: గత 12 నెలలుగా ఒక ఖాతాలో ఎటువంటి ఆర్థిక లావాదేవీ (డిపాజిట్ లేదా ఉపసంహరణ) జరగకపోతే, దానిని 'ఇన్‌యాక్టివ్'గా పరిగణిస్తారు. డోర్మాంట్ ఖాతా: ఖాతాలో వరుసగా 2 సంవత్సరాలు లావాదేవీ జరగకపోతే, అది 'డోర్మాట్' కేటగిరీలోకి వెళుతుంది. అటువంటి ఖాతాలు సైబర్ నేరస్థులకు మృదువైన లక్ష్యాలు, అందువల్ల వాటిని మూసివేయడానికి లేదా స్తంభింపజేయడానికి ఒక ఆదేశం ఉంది.జీరో బ్యాలెన్స్ ఖాతా: ఎక్కువ కాలం పాటు 0 బ్యాలెన్స్ కలిగి ఉండి ఎటువంటి కార్యకలాపాలు లేని ఖాతాలు మనీలాండరింగ్ కోసం ఉపయోగించే అవకాశం ఉంది. అందుకే అటువంటి 'జీరో బ్యాలెన్స్' ఖాతాలు కూడా మూసివేస్తారు.ఖాతాను యాక్టివ్‌గా ఉంచేందుకు ఏం చేయాలి?మీ ఖాతా ఈ వర్గాలలో దేనికైనా వస్తే, భయపడాల్సిన అవసరం లేదు. ఖాతాను తిరిగి యాక్టివ్ చేయడానికి, మీరు వెంటనే బ్యాంకును సందర్శించి ప్రక్రియను కొత్తగా పూర్తి చేయాలి. దీనితో పాటు, మీరు ఒక చిన్న లావాదేవీ చేయడం ద్వారా ఖాతాను 'యాక్టివ్' స్థితికి తీసుకురావచ్చు.

# న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ జట్టులోకి షమీ రీఎంట్రీ




టీమిండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమీ.. చాలాకాలంగా జట్టులో అందుబాటులో లేడు. చివరిసారిగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో కనిపించాడు. మార్చి 9న న్యూజిలాండ్‌తో టీమిండియాకు జరిగిన ఫైనల్ మ్యాచులో బౌలింగ్ చేశాడు. అనంతరం ఫిట్‌నెస్ సమస్యల కారణంగా తుది జట్టుకు షమీ దూరమైన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఏ టోర్నీలో.. ఏ ఇతర ఫార్మట్‌లోనూ అతడిని సెలక్టర్లు ఎంపిక చేయలేదు. అయితే దేశవాళీల్లో మాత్రం రాణిస్తున్నాడు.టీ20 ప్రపంచ కప్ 2026కి ముందు టీమిండియా.. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఇది జనవరి 11 నుంచి స్వదేశంలోనే ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కు షమీని సెలక్టర్లు ఎంపిక చేసే అవకాశముందని సమాచారం. ఇప్పటి వరకు ఈ విషయంపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. 'మహ్మద్ షమీ ఎంపిక గురించి చర్చ నడుస్తుంది. అతడి నైపుణ్యం మీద ఎలాంటి అనుమానమూ లేదు. కానీ అతడి ఫిట్‌నెస్ గురించే ఆందోళన అంతా. న్యూజిలాండ్ వన్డే సిరీస్‌కు ఒకవేళ అతడు ఎంపికైనా ఆశర్యపోవాల్సిన పని లేదు. అలాగే వన్డే ప్రపంచ కప్ 2027లో కూడా అతడు ఆడే అవకాశాలు లేకపోలేదు' అని బీసీసీఐ వర్గాలు అంటున్నాయి.కెరీర్ ఇలా.వన్డే ప్రపంచ కప్ 2023లో మహ్మద్ షమీ అత్యధిక వికెట్లు తీసుకున్న బౌలర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ 2023 ఫైనల్ తర్వాత అతడు టెస్టు మ్యాచులు కూడా ఆడటం లేదు. అలాగే షమీ టీ20ల్లో చివరిసారిగా ఫిబ్రవరిలో ముంబై వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచులో కనిపించాడు. బీసీసీఐ ఇటీవల ప్రకటించిన టీ20 ప్రపంచ కప్ 2026 జట్టులోనూ షమీ చోటు దక్కించుకోలేకపోయాడుప్రస్తుతం జరుగుతున్న దేశవాళీ టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో షమీ రాణిస్తున్నాడు. ఇప్పటి వరకు అతడు మూడు మ్యాచుల్లో 6 వికెట్లు పడగొట్టాడు. ఇటీవలే ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ బెంగాల్ తరఫున ఆడుతూ.. ఏడు మ్యాచుల్లో 16 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వనున్నారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో మహ్మద్ షమీని ఎంపిక చేసే అవకాశముందని సమాచారం.

# ప్రపంచంలో అత్యధిక బంగారు గనులున్న టాప్ 5 దేశాలేంటో తెలుసా?



బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో, 2024లో అత్యధిక బంగారం ఉత్పత్తి చేస్తున్న దేశాలపై ఈ కథనం వెలుగునిస్తుంది. చైనా 370 మెట్రిక్ టన్నులతో అగ్రస్థానంలో ఉండగా, రష్యా, ఆస్ట్రేలియా, కెనడా, అమెరికా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ప్రపంచ డిమాండ్‌ను తీర్చడంలో ఈ దేశాల పాత్ర, వాటి బంగారం నిల్వల ప్రాముఖ్యతను వివరిస్తుంది.కొంతకాలంగా బంగారం ధరలు ఉసెన్ బోల్ట్ కంటే వేగంగా పరిగెడుతున్నాయి. ఈ ఏడాది ధరలు ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి చేరుకున్నాయి. యుద్ధాలు, ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీసే సమయంలో దేశాలు తమ బంగారు నిల్వలపై ఆధారపడటంతో ముఖ్యంగా ఆర్థిక అల్లకల్లోల పరిస్థితుల మధ్య, బంగారం సంపద, స్థిరత్వానికి శాశ్వత చిహ్నంగా ఉంది. మరి అంత ప్రాధాన్యత, భారీ ధర కలిగిన బంగారం ఎక్కువ ఏ దేశంలో ఉత్పత్తి అవుతుంది? ఏ దేశంలో భారీగా గనులు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..

కొంతకాలంగా బంగారం ధరలు ఉసెన్ బోల్ట్ కంటే వేగంగా పరిగెడుతున్నాయి. ఈ ఏడాది ధరలు ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి చేరుకున్నాయి. యుద్ధాలు, ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీసే సమయంలో దేశాలు తమ బంగారు నిల్వలపై ఆధారపడటంతో ముఖ్యంగా ఆర్థిక అల్లకల్లోల పరిస్థితుల మధ్య, బంగారం సంపద, స్థిరత్వానికి శాశ్వత చిహ్నంగా ఉంది. మరి అంత ప్రాధాన్యత, భారీ ధర కలిగిన బంగారం ఎక్కువ ఏ దేశంలో ఉత్పత్తి అవుతుంది? ఏ దేశంలో భారీగా గనులు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.చైనా.. 2024లో 370 మెట్రిక్ టన్నుల బంగారం ఉత్పత్తితో చైనా ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉంది. ఇది షాన్‌డాంగ్, హెనాన్, ఇన్నర్ మంగోలియాలో విస్తరించి ఉంది. కఠినమైన పర్యావరణ కారణంగా కొన్ని చిన్న గనులు మూతపడ్డాయి. ఆభరణాలు, ఫ్యాషన్, పెరుగుతున్న అధునాతన సాంకేతిక అవసరాలు, బంగారు నిల్వలు స్వదేశంలో ఆకాశాన్ని తాకే డిమాండ్ పరిష్కారాన్ని కొనసాగిస్తూ స్థిరమైన వృద్ధికి సహాయపడతాయి. అంతేకాకుండా ముడి బంగారాన్ని శుద్ధి వాటిని భారీగా ఎగుమతి కూడా చేస్తోంది చైనా. కఠినమైన అడ్డంకులు ఉన్నప్పటికీ, ఈ స్మార్ట్ కన్సాలిడేషన్ చైనాను ముందు వరుసలో ఉంచుతుంది.చైనా.. 2024లో 370 మెట్రిక్ టన్నుల బంగారం ఉత్పత్తితో చైనా ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉంది. ఇది షాన్‌డాంగ్, హెనాన్, ఇన్నర్ మంగోలియాలో విస్తరించి ఉంది. కఠినమైన పర్యావరణ కారణంగా కొన్ని చిన్న గనులు మూతపడ్డాయి. ఆభరణాలు, ఫ్యాషన్, పెరుగుతున్న అధునాతన సాంకేతిక అవసరాలు, బంగారు నిల్వలు స్వదేశంలో ఆకాశాన్ని తాకే డిమాండ్ పరిష్కారాన్ని కొనసాగిస్తూ స్థిరమైన వృద్ధికి సహాయపడతాయి. అంతేకాకుండా ముడి బంగారాన్ని శుద్ధి వాటిని భారీగా ఎగుమతి కూడా చేస్తోంది చైనా. కఠినమైన అడ్డంకులు ఉన్నప్పటికీ, ఈ స్మార్ట్ కన్సాలిడేషన్ చైనాను ముందు వరుసలో ఉంచుతుంది.రష్యా.. 2024లో రష్యా దాదాపు 310 మెట్రిక్ టన్నుల బంగారాన్ని తవ్వింది. ప్రధానంగా సైబీరియా వంటి ప్రాంతాల నుండి ఒలింపియాడా వంటి దిగ్గజాల నుండి వచ్చింది. రష్యా-ఉక్రెయిన్ సంక్షోభం కొనసాగుతున్నప్పటికీ ఉత్పత్తి ఆగలేదు. ప్రభుత్వ మద్దతుగల సంస్థలు పాశ్చాత్యేతర కొనుగోలుదారులు, దేశీయ వినియోగానికి ఆధారపడతాయి.రష్యా.. 2024లో రష్యా దాదాపు 310 మెట్రిక్ టన్నుల బంగారాన్ని తవ్వింది. ప్రధానంగా సైబీరియా వంటి ప్రాంతాల నుండి ఒలింపియాడా వంటి దిగ్గజాల నుండి వచ్చింది. రష్యా-ఉక్రెయిన్ సంక్షోభం కొనసాగుతున్నప్పటికీ ఉత్పత్తి ఆగలేదు. ప్రభుత్వ మద్దతుగల సంస్థలు పాశ్చాత్యేతర కొనుగోలుదారులు, దేశీయ వినియోగానికి ఆధారపడతాయిఆస్ట్రేలియా.. బోడింగ్టన్, కాడియా వంటి ఓపెన్-పిట్ పవర్‌హౌస్‌ల నుండి ఆస్ట్రేలియా 300 మెట్రిక్ టన్నులను పంపిణీ చేసింది. ప్రకారం ప్రపంచంలోనే అతిపెద్ద నిల్వలను కలిగి ఉన్న ఇది స్థిరమైన నియమాలు, మౌలిక సదుపాయాలు, అన్వేషణ నగదుపై మనుగడ బంగారం అగ్ర ఎగుమతిగా నిలిచింది.ఆస్ట్రేలియా.. బోడింగ్టన్, కాడియా వంటి ఓపెన్-పిట్ పవర్‌హౌస్‌ల నుండి ఆస్ట్రేలియా 300 మెట్రిక్ టన్నులను పంపిణీ చేసింది. ప్రకారం ప్రపంచంలోనే అతిపెద్ద నిల్వలను కలిగి ఉన్న ఇది స్థిరమైన నియమాలు, మౌలిక సదుపాయాలు, అన్వేషణ నగదుపై కెనడా ఒంటారియో, క్యూబెక్, బ్రిటిష్ కొలంబియా వంటి ప్రాంతాలలో 200 మెట్రిక్ టన్నులను ఉత్పత్తి చేసింది. పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు, దృఢమైన %జూ+% ప్రమాణాలు, భూగర్భ శాస్త్రం మేజర్‌లకు సహాయపడతాయి. పెరుగుతున్న అన్వేషణతో ఎగుమతి-కేంద్రీకృతమై, ఇది ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి రావడానికి మౌలిక సదుపాయాలను పెంచుతూ నిల్వలను విస్తరిస్తుంది.కెనడా.. కెనడా ఒంటారియో, క్యూబెక్, బ్రిటిష్ కొలంబియా వంటి ప్రాంతాలలో 200 మెట్రిక్ టన్నులను ఉత్పత్తి చేసింది. పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు, దృఢమైన %జూ+% ప్రమాణాలు, భూగర్భ శాస్త్రం మేజర్‌లకు సహాయపడతాయి. పెరుగుతున్న అన్వేషణతో ఎగుమతి-కేంద్రీకృతమై, ఇది ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి రావడానికి మౌలిక సదుపాయాలను పెంచుతూ నిల్వలను విస్తరిస్తుంది.అమెరికా.. అమెరికా 170 మెట్రిక్ టన్నులు తవ్వింది. నెవాడా గనిలో గరిష్ట వాటాను దాదాపు 75 శాతం తీసుకుంది. అంతేకాకుండా అలాస్కా రాష్ట్రాలలో తవ్విన మొత్తం బంగారు లోహానికి కూడా అలాస్కా వాటాలు తోడయ్యాయి. పెద్ద సంస్థలు దీర్ఘకాలిక గనులను నడుపుతూ శుద్ధి, ఎగుమతులకు సహాయపడతాయి. అమెరికా.. అమెరికా 170 మెట్రిక్ టన్నులు తవ్వింది. నెవాడా గనిలో గరిష్ట వాటాను దాదాపు 75 శాతం తీసుకుంది. అంతేకాకుండా అలాస్కా రాష్ట్రాలలో తవ్విన మొత్తం బంగారు లోహానికి కూడా అలాస్కా వాటాలు తోడయ్యాయి. పెద్ద సంస్థలు దీర్ఘకాలిక గనులను నడుపుతూ శుద్ధి, ఎగుమతులకు సహాయపడతాయి.

# దీప్తి శర్మ ప్రపంచ రికార్డు తొలి బౌలర్‌గా




టీమిండియా మహిళల స్టార్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ.. సరికొత్త రికార్డు సృష్టించింది. టీ20 చరిత్రలో 152 వికెట్లు తీసి అత్యధిక వికెట్లు పడగొట్టిన తొలి బౌలర్‌గా ప్రపంచ రికార్డు నెలకొల్పింది. మంగళవారం శ్రీలంక జట్టులో ఐదో టీ20లో దీ ఈ ఫీట్ అందుకుంది. ఈ క్రమంలో ఆస్ట్రేలియాకు చెందిన మేగాన్ షుట్ రికార్డును ఆమె అధిగమించింది.శ్రీలంకతో జరిగిన ఐదో టీ20లో దీప్తి శర్మ నిలాక్షిక సిల్వాను ఎల్బీడబ్ల్యూ చేసింది. దీంతో ఆమె కెరీర్ 152వ టీ20 వికెట్ తన ఖాతాలో వేసుకుంది. దీనితో ఇప్పటివరకు ఆస్ట్రేలియా పేసర్ మేగాన్ షుట్ (151 వికెట్లు) పేరిట ఉన్న రికార్డును దీప్తి బద్దలు కొట్టింది. ఈ ఫార్మాట్‌లో అత్యధిక వికెట్లు తీసిన మొదటి ముగ్గురు ఆటగాళ్ల జాబితాలో దీప్తి (152) మొదటి స్థానంలో ఉండగా, మేగాన్ షుట్ (151) రెండో స్థానంలో, పాకిస్థాన్‌కు చెందిన నిదా దార్ (144) మూడో స్థానంలో ఉన్నారు.అన్ని ఫార్మాట్‌లలో మేటి.దీప్తి శర్మ టీ20ల్లోనే కాకుండా.. టెస్ట్, వన్డేల్లోనూ అద్భుతమైన రికార్డులు నెలకొల్పింది. వన్డేల్లో 162 వికెట్లు, టెస్టుల్లో 20 వికెట్లు తీసుకుంది. ఈ ఏడాది జరిగిన మహిళల వన్డే ప్రపంచ కప్ 2025లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచిన విషయం తెలిసిందే. తాజాగా టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో అగ్రస్థానానికి చేరుకుంది.మ్యాచ్ విషయానికొస్తే.శ్రీలంక మహిళల క్రికెట్ జట్టుతో టీమిండియా ఐదు టీ20ల సిరీస్‌లో తలపడిన విషయం తెలిసిందే. అన్నింట్లోనూ గెలిచి 5-0తో శ్రీలంకను భారత్ క్లీన్ స్వీప్ చేసింది. మన అమ్మాయిలు ఆది నుంచి ఆధిపత్యం ప్రదర్శిస్తూ వచ్చింది. ఫలితం.. అన్ని మ్యాచుల్లోనూ విజయం. వన్డే ప్రపంచ కప్ 2025 నుంచి అజేయంగా నిలుస్తూ వస్తున్న టీమిండియా.. శ్రీలంకతో సిరీస్‌ను దక్కించుకుంది.

# ప్రపంచంలో నాలుగో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన భారత్




4.18 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థతో జపాన్‌ను భారత్ వెనక్కి నెట్టి ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని ప్రభుత్వం పేర్కొంది. 2030 నాటికి జర్మనీని అధిగమించి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా కూడా ఇది పయనిస్తోంది. స్థిరంగా బలమైన వృద్ధి గణాంకాలతో భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ కూడా. 2025-26 రెండవ త్రైమాసికంలో భారతదేశ వాస్తవ %+ఱూ% 8.2 శాతం పెరిగింది, ఇది మొదటి త్రైమాసికంలో 7.8 శాతం, గత ఆర్థిక సంవత్సరం నాల్గవ త్రైమాసికంలో 7.4 శాతంగా ఉంది.2025 నాటికి సంస్కరణలను వివరిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన విడుదల ప్రకారం.. 4.18 ట్రిలియన్ డాలర్ల %+ఱూ%తో, భారతదేశం జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. రాబోయే 2.5 నుండి 3 సంవత్సరాలలో జర్మనీని కూడా దాటేసి మూడవ స్థానానికి చేరుకునే అవకాశం ఉంది. 2030 నాటికి జీడీపీ 7.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా.

గురువారం,
జనవరి 01, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# 66 ఏళ్ల వయసులో

## నాగార్జున ఫిట్‌నెస్ సీక్రెట్ ఇదే



టాలీవుడ్ మన్మథుడు అంటే ఠక్కున గుర్తొచ్చే పేరు నాగార్జున అక్కినేని. ప్రస్తుతం ఆయన వయసు 66 ఏళ్లు. కానీ ఇప్పటికీ పాతికేళ్ల కుర్రాడిలా కనిపిస్తూ తన ఫిట్‌నెస్ తో కుర్ర హీరోలకు సైతం గట్టిపోటీనిస్తుంటారు. నాగ్ ఫిట్‌నెస్, డైట్ సీక్రెట్స్ కోసం అటు సెలబ్రెటీస్, ఇటు యూత్ తెగ సెర్చ్ చేస్తుంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన ఫిట్‌నెస్ సీక్రెట్ రివీల్ చేశారు నాగ్.అక్కినేని నాగార్జున క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. దశాబ్దాలుగా సినీరంగంలో అత్యధిక ఫాలోయింగ్ సంపాదించుకున్న హీరో. గ్రీకువీరుడు, మన్మథుడు, కింగ్ అంటూ అమ్మాయిల హృదయాల్లో స్థానం సొంతం చేసుకున్నారు. ఇప్పటికీ బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. అక్కినేని నాగార్జున క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. దశాబ్దాలుగా సినీరంగంలో అత్యధిక ఫాలోయింగ్ సంపాదించుకున్న హీరో. గ్రీకువీరుడు, మన్మథుడు, కింగ్ అంటూ అమ్మాయిల హృదయాల్లో స్థానం సొంతం చేసుకున్నారు. ఇప్పటికీ బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు.ప్రస్తుతం నాగ్ వయసు 66 సంవత్సరాలు. ఇప్పటికీ ఏమాత్రం తగ్గని అందంతోపాటు.. ఫిట్‌నెస్ విషయంలోనూ కుర్ర హీరోలకు పోటీనిస్తుంటారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఫిట్‌నెస్ సీక్రెట్ పంచుకున్నారు. తాను ఎప్పుడూ కడుపు మాడ్చుకుని డైటింగ్ చేయలేదని అన్నారు. ప్రస్తుతం నాగ్ వయసు 66 సంవత్సరాలు. ఇప్పటికీ ఏమాత్రం తగ్గని అందంతోపాటు.. ఫిట్‌నెస్ విషయంలోనూ కుర్ర హీరోలకు పోటీనిస్తుంటారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఫిట్‌నెస్ సీక్రెట్ పంచుకున్నారు. తాను ఎప్పుడూ కడుపు మాడ్చుకుని డైటింగ్ చేయలేదని అన్నారు.అలాగే ఎప్పుడూ జిమ్ చేయకుండా ఉండలేదట. దాదాపు 45 సంవత్సరా లుగా జిమ్ చేస్తున్నానని.. ఏరోజు దానిని మిస్ చేయలేదని తెలిపారు. ఆరోగ్యం బాలేక.. వెళ్లలేని పరిస్థితుల్లో ఉంటే తప్ప జిమ్ చేయకుండా ఉంటానని అన్నారు. అలాగే ప్రతి విషయాన్ని పాజిటివ్ గా తీసుకుంటానని చెప్పుకొచ్చారు. అలాగే ఎప్పుడూ జిమ్ చేయకుండా ఉండలేదట. దాదాపు 45 సంవత్సరాలుగా జిమ్ చేస్తున్నానని.. ఏరోజు దానిని మిస్ చేయలేదని తెలిపారు. ఆరోగ్యం బాలేక.. వెళ్లలేని పరిస్థితుల్లో ఉంటే తప్ప జిమ్ చేయకుండా ఉంటానని అన్నారు. అలాగే ప్రతి విషయాన్ని పాజిటివ్ గా తీసుకుంటానని చెప్పుకొచ్చారు.ప్రతి విషయానికి నిరుత్సాహపడనని అన్నారు. 2025 ఏడాది తాను చాలా సంతోషంగా ఉన్నానని.. అటు కెరీర్, ఇటు పర్సనల్ లైఫ్ చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అటు అఖిల్ వివాహం.. నాగ చైతన్య, శోభిత పెళ్లై ఏడాది గడిచిందని తెలిపారు. ప్రతి విషయానికి నిరుత్సాహపడనని అన్నారు. 2025 ఏడాది తాను చాలా సంతోషంగా ఉన్నానని.. అటు కెరీర్, ఇటు పర్సనల్ లైఫ్ చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అటు అఖిల్ వివాహం.. నాగ చైతన్య, శోభిత పెళ్లై ఏడాది గడిచిందని తెలిపారు.ఆ రెండు జంటలను చూస్తుంటే తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇన్నాళ్లు హీరోగా నటించిన నాగ్.. ఇప్పుడు పాత్ర నచ్చితే విలన్ రూల్స్ సైతం చేస్తున్నారు. ఇటీవలే కుబేర, కూలీ చిత్రాలతో ఆకట్టుకున్నారు. ప్రస్తుతం తన 100వ సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. ఆ రెండు జంటలను చూస్తుంటే తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇన్నాళ్లు హీరోగా నటించిన నాగ్.. ఇప్పుడు పాత్ర నచ్చితే విలన్ రూల్స్ సైతం చేస్తున్నారు. ఇటీవలే కుబేర, కూలీ చిత్రాలతో ఆకట్టుకున్నారు. ప్రస్తుతం తన 100వ సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు.

# ఏంటి బాసూ సంగ అదిరిపోద్దీ సంక్రాంతీ డ్యాన్స్ ఇరగదీసిన చిరు, వెంకీ




మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేశ్ ఒకే ఫ్రేములో కనిపిస్తే ఆ వైబ్ ఎలా ఉంటుందో చెప్పక్కర్లేదు. తెలుగు అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న తరుణం ఇది. వెంకీ, చిరు ఇద్దరు కలిసి సినిమా చేయాలని చాలా కాలంగా ఫ్యాన్స్ కోరుకుంటున్న సంగతి తెలిసిందే. ఇన్నాళ్లు ఆ కల నిజం కాబోతుంది. చిరు నటిస్తున్న మన శంకరవరప్రసాద్ గారు సినిమాలో వెంకీ అతిథి పాత్రలో కనిపించనున్నారు. మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న సినిమా ఇది. ఇప్పటికే ఈ మూవీపై మంచి అంచనాలు ఉన్నాయి. అలాగే ఇదివరకు విడుదలైన మీసాల పిల్ల సాంగ్ సైతం విపరీతంగా ఆకట్టుకుంది. ఈ ఒక్క పాటతో సినిమాపై మరింత క్యూరియాసిటీ పెంచేశాడు డైరెక్టర్ అనిల్. ఇప్పుడు ఈ సినిమా నుంచి మెగా విక్టరీ మాస్ సాంగ్ రిలీజ్ చేశారుచిరు, వెంకీ కాంబోలో రూపొందించిన మాస్ సాంగ్ ఇది. తాజాగా విడుదలైన ఈ పాటలో చిరంజీవి, వెంకటేశ్ ఇద్దరూ స్టైలిష్ పబ్ సెట్టింగ్ లో గ్రాండ్ ఎంట్రీ ఇస్తూ మాస్ స్టెప్పులు అదరగొట్టారు. ఇద్దరూ కలిసి ఫుల్ ఎనర్జిటిక్ స్టెప్పులతో డ్యాన్స్ చేస్తూ స్క్రీన్ షేక్ చేశారు. అలాగే తమ అభిమానులను విజువల్ ట్రీట్ అందించారు. మొదటిసారి బాసు, వెంకీ కలిసి కనిపించడంతో విడుదలైన కాసేపట్లోనే ఈ సాంగ్ సోషల్ మీడియా ట్రెండింగ్ లోకి వెళ్లిపోయింది.ఈ సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా.. ఈ పాటను కాసర్ల శ్యామ్ రాశారు. ఏంటి బాసూ సంగతీ.. అదిరిపోద్దీ సంక్రాంతీ.., ఏంటి వెంకీ సంగతీ.. ఇరగతీద్దాం సంక్రాంతీ..' అంటూ సాగే పదాలు పండగ వాతావరణాన్ని తీసుకువచ్చాయి. అలాగే చిరు, వెంకీ స్టెప్పులు, మ్యూజిక్, లిరిక్స్ ఆకట్టుకుంటున్నాయి. ఇందులో చిరు జోడిగా నయనతార నటిస్తుండగా.. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 12న ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# చురకత్తిలాంటి చూపుతో కవ్విస్తున్న క్రేజీ బ్యూటీ కామాక్షి లేటెస్ట్ పిక్స్

కామాక్షి భాస్కర్ల.. ఈ ముద్దుగుమ్మ పేరు ఇప్పుడు టాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తుంది. ఈ చిన్నది తన అందం, అభినయంతో అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతుంది. చైనాలో ఎంబీబీఎస్ చదివి, అపోలో హాస్పిటల్‌లో కొంతకాలం డాక్టర్‌గా చేసింది ఆమె, తర్వాత సినిమా రంగంలోకి అడుగుపెట్టింది.కామాక్షి తన నటనా జీవితాన్ని 2019లో ప్రియురాలు అనే సినిమాతో మొదలు పెట్టింది. అయితే, ఆమెకు నిజమైన గుర్తింపు 2021లో విడుదలైన మా ఊరి పొలిమేర చిత్రంతో వచ్చింది. ఈ హారర్-థ్రిల్లర్ చిత్రంలో ఆమె నటన ప్రేక్షకులను ఆకట్టుకుంది.కామాక్షి తన నటనా జీవితాన్ని 2019లో ప్రియురాలు అనే సినిమాతో మొదలు పెట్టింది. అయితే, ఆమెకు నిజమైన గుర్తింపు 2021లో విడుదలైన మా ఊరి పొలిమేర చిత్రంతో వచ్చింది. ఈ హారర్-థ్రిల్లర్ చిత్రంలో ఆమె నటన ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఈ సినిమాలో ఛాలెంజింగ్ రోల్ లో కనిపించి ఆకట్టుకుంది. పొలిమేర 2లో లక్ష్మీ పాత్రలో నటించి మరింత ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రంలో ఆమె నటనకు గానూ 2024లో న్యూ ఢిల్లీలో జరిగిన 14వ దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ నటి అవార్డును గెలుచుకుంది.ఈ సినిమాలో ఛాలెంజింగ్ రోల్ లో కనిపించి ఆకట్టుకుంది. పొలిమేర 2లో లక్ష్మీ పాత్రలో నటించి మరింత ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రంలో ఆమె నటనకు గానూ 2024లో న్యూ ఢిల్లీలో జరిగిన 14వ దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ నటి అవార్డును గెలుచుకుంది.ఇటీవలే 12 ఎ రైల్వే కాలనీ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేకపోయింది. యావరేజ్ టాక్ ను సొంతం చేసుకుంది. కానీ కామాక్షి నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఇటీవలే 12 ఎ రైల్వే కాలనీ అనే సినిమాతో ప్రేక్షకుల ముదుకు వచ్చింది. ఈ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేకపోయింది. యావరేజ్ టాక్ ను సొంతం చేసుకుంది. కానీ కామాక్షి నటనకు మంచి మార్కులు పడ్డాయి. సినిమాలతోనే కాదు సోషల్ మీడియాలోనూ చాలా బిజీగా ఉంటుంది ఈ వయ్యారి భామ. రెగ్యులర్ గా క్రేజీ ఫోటోలను పంచుకుంటూ అభిమానులను అలరిస్తుంది. ఈ బ్యూటీకి సోషల్ మీడియాలో మంచి క్రేజ్ ఉంది. సినిమాలతోనే కాదు సోషల్ మీడియాలోనూ చాలా బిజీగా ఉంటుంది ఈ వయ్యారి భామ. రెగ్యులర్ గా క్రేజీ ఫోటోలను పంచుకుంటూ అభిమానులను అలరిస్తుంది. ఈ బ్యూటీకి సోషల్ మీడియాలో మంచి క్రేజ్ ఉంది.



# చీరకట్టులో చిలకమ్మా వయ్యారాలతో కవ్విస్తున్న రెజీనా కాసాండ్రా



రెజీనా కాసాండ్రా.. సుధీర్ బాబు నటించిన శివ మనస్సులో శృతి అనే సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించింది అందాల ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా .. తొలి సినిమాతోనే తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆతర్వాత బ్యాక్ టు బ్యాక్ ఆఫర్స్ అందుకుంది . రెజీనా కాసాండ్రా.. సుధీర్ బాబు నటించిన శివ మనస్సులో శృతి అనే సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించింది అందాల ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా.. తొలి సినిమాతోనే తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆతర్వాత బ్యాక్ టు బ్యాక్ ఆఫర్స్ అందుకుంది. రెజీనా కాసాండ్రా.. సుధీర్ బాబు నటించిన శివ మనస్సులో శృతి అనే సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించింది అందాల ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా.. తొలి సినిమాతోనే తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకు ంది. ఆతర్వాత బ్యాక్ టు బ్యాక్ ఆఫర్స్ అందుకుంది. ఇక తెలుగులో వరుసగా సినిమాలు చేసి మెప్పించింది రెజీనా అయినా కూడా ఆశించిన స్థాయిలో గుర్తింపు మాత్రం తెచ్చుకోలేకపోయింది ఈ అమ్మడు. స్టార్ హీరోల సినిమాల్లో కనిపించినప్పటికీ లాభం లేకుండా పోయింది. ఇక తెలుగులో వరుసగా సినిమాలు చేసి మెప్పించింది రెజీనా అయినా కూడా ఆశించిన స్థాయిలో గుర్తింపు మాత్రం తెచ్చుకోలేకపోయింది ఈ అమ్మడు. స్టార్ హీరోల సినిమాల్లో కనిపిం చినప్పటికీ లాభం లేకుండా పోయింది. తెలుగుతో పటు తమిళ్ లోనూ సినిమాలు చేస్తుంది ఈ అందాల భామ. తెలుగులో ఈ అమ్మడు 14 సినిమాల్లో నటించి మెప్పించింది. హీరోయిన్ గానే కాదు స్పెషల్ సాంగ్స్ లోనూ కనిపించి అదరగొట్టింది. మెగాస్టార్ చిరంజీవి సినిమాలో స్పెషల్ సాంగ్ చేసి అదరగొట్టింది. తెలుగుతో పటు తమిళ్ లోనూ సినిమాలు చేస్తుంది ఈ అందాల భామ. తెలుగులో ఈ అమ్మడు 14 సినిమాల్లో నటించి మెప్పించింది. హీరోయిన్ గానే కాదు స్పెషల్ సాంగ్స్ లోనూ కనిపించి అదరగొట్టింది. మెగాస్టార్ చిరంజీవి సినిమాలో స్పెషల్ సాంగ్ చేసి అదరగొట్టింది. చిరంజీవి, దుమ్మురేపింది రెజీనా కాసాండ్రా. హిందీలోనూ ఈ అమ్మడు అదృష్టాన్ని పరీక్షిచిరంజీవి, దుమ్మురేపిందించుకుంది, కేసరి చాప్టర్ 2, జాట్ సినిమాలో కనిపించింది ఈ వయ్యారి భామ. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ ఆకట్టుకుంటుంది. దాంతో ఈ బ్యూటీ ఫోటోలకు కుర్రకారు ఫిదా అవుతున్నారు. కొంటె కామెంట్స్ తో రెచ్చిపోతున్నారు.

# అతను పెళ్లి చేసుకోవడం నాకు నచ్చలేదు



కేరక్టర్ ఆర్టిస్ట్ గా నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న వారిలో సుధా ఒకరు. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించారు సుధా. అమ్మ పాత్రలకు సుధా పెట్టింది పేరు. ఎన్నో సినిమాల్లో వైవిధ్యమైన పాత్రలు పోషించారు సుధా. హీరో, హీరోయిన్ అమ్మ పాత్ర అంటే టక్కున గుర్తొచ్చే పేరు సుధా. ఇప్పటికీ గ్యాప్ లేకుండా సినిమాలు చేస్తూ దూకుపోతున్నారు సుధా. కాగా గతంలో ఆమె చేసిన కామెంట్స్ ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. వృత్తిపరమైన సవాళ్లను, అనుభవాలను పాసింగ్ క్లౌడ్స్ అని అన్నారు, వాటిని జీవిత పాఠాలుగా స్వీకరించి ధైర్యంగా ముందుకు సాగుతున్నానని తెలిపారు సుధా. ఎదుటివారి ఈర్ష్య వల్ల వారికే నష్టం జరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.సుధా ఇండస్ట్రీలో తన స్నేహితుల గురించి మాట్లాడుతూ.. బెంగళూరు పద్మ, చంద్రమోహన్, జలంధర వంటి వారితో తనకున్న సన్నిహిత బంధం ఉంది అని అన్నారు. పని చేసే ప్రదేశంలో తోటి కళాకారులనే తన కుటుంబంగా భావిస్తానని, వారి ఆరోగ్యం, శ్రేయస్సు గురించి ఆలోచిస్తానని చెప్పారు. తన తల్లి తనకు ఇచ్చిన గొప్ప జీవిత పాఠాన్ని గుర్తుచేసుకుంటూ, డబ్బు కంటే మనుషులను సంపాదించుకోవడమే నిజమైన సంపదని అన్నారు సుధా. బంధుత్వాలు రక్త సంబంధాలకే పరిమితం కాదని, ఆపదలో ఆదుకునేవారే నిజమైన బంధువులని తన తల్లి మాటలను గుర్తుచేసుకున్నారు.అదేవిధంగా దివంగత నటుడు ఉదయ్ కిరణ్‌ను దత్తత తీసుకోవాలన్న తన కోరిక వెనుక ఉన్న కారణాలను సుధా వివరించారు. తల్లిని కోల్పోయి, తండ్రికి దూరమై, వైవాహిక జీవితంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉదయ్ కిరణ్ ఒంటరితనం ఆమెను కదిలించిందని అన్నారు. అనాథగా, ఒక రకంగా సముద్రం నడిమధ్యలో ఉన్నట్లు అనిపించిన ఉదయ్ కిరణ్‌ను చూసినప్పుడు దేవుడు తనకిచ్చిన బిడ్డగా అనిపించిందని ఆమె అన్నారు. 45 సంవత్సరాలు దాటిన తర్వాత దత్తత తీసుకోవచ్చన్న నిబంధనల ప్రకారం, న్యాయపరంగా అన్ని పత్రాలను సిద్ధం చేసి, కోర్టు ఆర్డర్ కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఉదయ్ కిరణ్ తనను దూరం చేసుకున్నాడని సుధా ఆవేదన వ్యక్తం చేశారు. తన ఫోన్, తన కుమార్తె ఫోన్, అలాగే తన హెయిర్ స్టైలిస్ట్ ఫోన్ కూడా ఎత్తడం మానేశాడని తెలిపారు. ఉదయ్ కిరణ్ పెళ్లి గురించి తనకు తెలియదని, ఆ పెళ్లికి తాను వెళ్లలేదని సుధా చెప్పారు, ఆ అమ్మాయి అతడికి సరిపోకపోవచ్చని అనిపించిందని అన్నారు. ఉదయ్ కిరణ్ బ్రతికి ఉంటే తనకు ఒక బలమైన తోడు ఉండేదని, అతని అకాల మరణం తనను తీవ్రంగా కలచివేసిందని ఆమె అన్నారు. చలపతిరావు గారు, తాను ఉన్న షూటింగ్‌లో ఉదయ్ కిరణ్ తన కాళ్లపై పడి ఏడ్చాడని, ఆ సంఘటనను ఎప్పటికీ మర్చిపోలేనని సుధా కన్నీళ్లతో గుర్తుచేసుకున్నారు.

# కొత్త సినిమా మొదలు పెట్టిన స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ



తన ప్రత్యేకమైన కథా ఎంపికలు, శక్తివంతమైన నటనతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, తన ఆరో చిత్రానికి సిద్ధమవుతున్నారు. తాజాగా ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదలైన అద్భుతమైన పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సిద్ధు జొన్నలగడ్డ, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కలయికలో వస్తున్న మూడో చిత్రమిది. గతంలో వీరి కలయికలో వచ్చిన డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ సినిమాలు భారీ విజయం సాధించాయి. ఇప్పుడు వారు హ్యాట్రిక్ కోసం సన్నద్ధమవుతున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారుతన ప్రత్యేకమైన కథన శైలితో గుర్తింపు పొంది, తెలుగు చిత్ర సీమలో ప్రతిభగల యువ దర్శకులలో ఒకరిగా పేరుగాంచిన స్వరూప్ ఆర్ఎస్‌జే.. ఈ ప్రతిష్టాత్మక చిత్రం యొక్క కథ, కథనం మరియు దర్శకత్వ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అద్భుతమైన ప్రపంచాన్ని తెరపై ఆవిష్కరించనున్నారు.అదంగా లేదు అన్న హీరోయిన్‌తో హిట్ కొట్టిన వంశీ..ఈ సినిమాలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారుతన ప్రత్యేకమైన కథన శైలితో గుర్తింపు పొంది, తెలుగు చిత్ర సీమలో ప్రతిభగల యువ దర్శకులలో ఒకరిగా పేరుగాంచిన సమయంలో వినోదాత్మకమైన అవతారంలో చూడబోతున్నాము. నిరంతరం తనను తాను కొత్తగా ఆవిష్కరించుకోవడంలో పేరుగాంచిన సిద్ధు జొన్నలగడ్డ, నటుడిగా తనను సవాలు చేసే కథలను ఎంచుకోవడంలో మరియు ప్రేక్షకులను మరింత లోతుగా ఆకట్టుకోవడంలో తన నిబద్ధతను మరోసారి చాటుకున్నారు. కేవలం ప్రకటనతోనే ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com